Regd: No. H 634 Andhra Janatha Hyderabad 4 పేజీలు: 7 నయా పైసలు

24 సం॥ల అనుభవం గల కంపెనీ వారు బాగుచేసి యున్నాము
వరిబీజము (బుడ్డ)
ఆపరేషన్ లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రే అండ్ కో., (రిజిష్టర్డు) దవాఖాన
సనా బస్ డిపో ఎదుట
గాంధీగూడ, హైదరాబాద్.
(Khan & Sons)

ఆంధ్రజనత

ఆరోగ్యమే మహాభాగ్యము
తాము ఇంత బలహీనులా? బాధపడవలసినదేనా? సౌఖ్యముగా, ఆనందముగా, ఉత్సాహముగా, కాంతివంతముగా నుండి, ఆనందమయ జీవితమును, పొందదలచినచో, ఫల, పుష్ప, రసములతోను, మూలికా సారముల తోను, తయారైన "స్పిరిటాల్" ఒకసీసానువాడండి. సీసా ఖరీదు రు 5-75 మాత్రమే. నూటికి నూరు పాళ్ళు గ్యారంటీ అని ప్రపంచ ఖ్యాతి గాంచి యున్నది.
ఇండియన్ మెడిసిన్ హౌస్,
ఫోన్: 818 విజయవాడ-2

200006
సంపాదకుడు: కె. యస్. సుబ్రహ్మణ్యం
సంపుటి 4 హైదరాబాద్, బుధవారం 7-1-1959 సంచిక 185

ధరల కంట్రోలు వల్ల వ్యవసాయాదాయం తగ్గకుండా చర్యలు

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన ప్లానింగ్ తీర్మానంలో ముఖ్య విశేషం

అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నిధుల సేకరణకు షట్సూత్ర ప్రణాళిక

అభయంకరనగర్, జనవరి 6

ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజ స్థాపన కృషిలో ప్రజలు ప్రత్యక్షముగా పాల్గొనేటట్టు చేయటం, ఉత్పత్తి పెరగటతో పాటు వ్యవసాయాదాయం తగ్గకుండా జాగ్రత్తలు వహించటం, దేశంలో విస్తారంగా లభ్యమౌతున్న అనేకలాన్ని పిని యోగించుకునే పద్ధతిలో పెట్టుబడులను పెట్టటం అనే కాంగ్రెసు వర్కింగ్ కమిటీ ఈ రోజున సుదీర్ఘ చర్చ అనంతరం ఆమోదించిన 5 పేజీల ప్రణాళికా తీర్మానంలో ముఖ్య విశేషాలు.

ఈ అంశాలు మూడు వారాలక్రితం వర్కింగ్ కమిటీ జారీచేసిన ప్రణాళికా తీర్మానంలో జరిగిన ప్రధానమైన మార్పులను సూచిస్తున్నాయి. తీర్మానం ఆఖరు ప్యారా కొత్తగా చేర్చబడింది. దానిలో ఇలా ఉంది: "ప్రణాళికా లక్ష్యం ప్రజాస్వామ్య, సోషలిస్టు సమాజ నిర్మాణమనే విషయం జాతిముందు స్పష్టంగాను, సందేహరహితంగానుఉంచి సోషలిజాన్ని సాధించటానికి వ్యక్తిగతంగాను, పలువురి సహకారంతోను చేయవలసిన కృషిపమిటో ప్రజలకు స్పష్టంగా వివరించాలి. వ్యక్తిగత, సాంఘిక అవసరాలను మాత్రమే ప్రాముఖ్యమివ్వటం కాకుండా వాటిని సాధించటానికి పనిచేయవలసిన బాధ్యతకుకూడా ప్రాముఖ్యమివ్వాలి."

ప్రణాళికకు ఆర్థిక వనరులను సంపాదించటానికి, ఈ మూసాయిదాతీర్మానం ఒక షట్సూత్ర కార్యక్రమాన్ని సూచించినది. 1. ప్రజాసహకారం నిమిత్తం అదనపునిధులు సేకరించటంద్వారా ప్రజాసంస్థలను నడపటం. 2. భూమి కులపై పన్నుల నిర్ణయాలు విధించటం, పిల్లైన పన్నులను రిగుతుతి సుంకాలను, పెంచి చర్యలు [illegible] 4. [illegible] అనవసరపు [illegible] సవరించటం [illegible] లాభాలను పరిమితం చేయటం, చేసిన ఖర్చుకు ఆర్థిక పరిమితులు ఉండేట్టు చేయటం, (6) అధిక వ్యయంతో భవన నిర్మాణాలను మానివేయటం.

ఈ షట్సూత్ర ఈ కార్యక్రమానికి వర్కింగ్ కమిటీమరొక సూత్రాన్ని కూడా చేర్చినది. అది ఇలా ఉన్నది: "ధరలు ఇక పెరగకుండా చూడవలసిన అవసరం ఉన్నప్పటికీ ఉత్పత్తి పెరగటంతో వ్యవసాయాదాయం తగ్గకుండా చూడటం కూడా అవసరం. వ్యవసాయరంగంలో అధికోత్పత్తి ప్రోత్సహించటానికి ఉత్పత్తితోపాటు ఆదాయం కూడా పెరుగుతుందనే భావం కల్గించటం అవసరం."

ఈ తీర్మానంపై జరిగిన చర్చలో చాలా భాగం ప్రైవేట్ రంగంలో లాభాలను పరిమితం చేయాలన్న మాటలపై జరిగినది. ఈ మాటలు రెండుసార్లు సవరించబడినవి. కొందరు వీటిని తొలగించాలని అన్నారు. కాని మధ్యాహ్నం చర్చలో పలువురు అగ్రనాయకులు వీటిని బలపరచిన తర్వాత అవి అలాగే ఉంచబడినవి.

మొదటి ముసాయిదాలో జరిగిన మరో మార్పులో ద్వితీయ ప్రణాళిక లక్ష్యాలు అత్యాశను సూచించేవిగా లేవని వివర్ణించటం జరిగినది. కుటుంబ నియంత్రణ విధానాన్ని వివరిస్తూ మరికొన్ని వాక్యాలు చేర్చబడినవి.

ఆహారోత్పత్తిని వృద్ధిపరచటానికి పాద యాత్రలు

మండల కాంగ్రెస్‌లకు వర్కింగ్ కమిటీ ఆదేశం

అభయంకర్‌నగర్, జనవరి 6

వ్యవసాయోత్పత్తుల కనీస కార్యక్రమాన్ని అమలుపరచటానికి, జరుగుతున్న కృషిని ఉధృతం చేయటానికి గాను జనవరి 30 నుంచి ఫిబ్రవరి 4 వరకు ప్రతి మండల కాంగ్రెస్ కమిటీ పాదయాత్రలు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈ రోజున నిర్ణయించినది.

ఈ కార్యక్రమాన్ని అమలు పరచటంలో కాంగ్రెసు పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర శాసన సభ్యులు, ఎ.ఐ.సి.సి. సభ్యులు, స్థానిక సంస్థల సభ్యులు మండల కాంగ్రెసులతో సహకారంచేట్టు చేయవలసిన బాధ్యతను వర్కింగ్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గాలపైన ఉంచినది.

కార్యక్రమంలో ప్రతి అంశాన్ని గురించి జిల్లాల వారీగా లక్ష్యాలను నిర్ణయించవలసిన బాధ్యత కూడా ప్రదేశ్ కార్యవర్గానికే అప్పగించబడింది.

యువజన మహిళా కిసాన్, కార్మిక విభాగాలను వ్యవస్థీకరించటంలో మండల కమిటీలకు సభ్యులందరు తోడ్పడాలని కూడా వర్కింగ్ కమిటీ ఆదేశించినది. ఈ సందర్భంలో జరిగే కాంగ్రెసు ఎన్నికలలో కూడా వారి సహకారాన్ని పొందాలని సూచించినది. "కార్యకర్తలలో ఎవరైనా నిర్దిష్ట కార్యక్రమాన్ని సాధించ లేక పోయినట్లయితే వచ్చే సంవత్సరం కాంగ్రెస్ ఎన్నికలలో పోటీ చేయటానికి వారు అర్హత కోల్పోతారు.

లెజిస్లేచర్ పార్టీలకు చెల్లించవలసిన బాకీలు చెల్లించకుండా ఉండే వారి గురించి కూడా వర్కింగ్ కమిటీ చర్చ జరిపినది. వరుసగా రెండు నెలలు పార్టీకి తామివ్వవలసిన చందాలు చెల్లించని వారిని పార్టీ ఎన్నికలలో పోటీ చేయడానికి అనర్హులుగా ప్రకటించాలని వర్కింగ్ కమిటీ నిర్ణయించినది.

ఆయుర్వేద డాక్టర్ మరణం

హైదరాబాద్, జనవరి 6

సికింద్రాబాద్‌లో ప్రయివేటు ఆయుర్వేద దవాఖానాలో నిన్న సంభవించిన పేలుడు ప్రమాదంలో గాయపడిన ఆయుర్వేద డాక్టర్ శ్రీ వి. రామలింగం కె. ఇ. ఎమ్. ఆస్పత్రిలో నిన్న మరణించాడు.

ఈప్రమాదంలో గాయపడిన మరి నలుగురు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

సంక్రాంతికై సరికొత్తగా వచ్చినవి
DRAM DRESSES
రామ్ డ్రెసెస్
సుల్తాన్ బజార్ క్రాస్, హైదరాబాద్

గత ఆదివారంనాడు ఉస్మానియా యూనివర్సిటీ స్నాతకోత్సవంలో గవర్నర్ శ్రీ భీమ్‌సేన్ సచార్ స్నాతకోపన్యాసం చేస్తున్నప్పుడు తీసిన ఫోటో.

ఏనుగ పై మీనన్ స్వారీ

నాగపూర్, జనవరి 6

భారత రక్షణ మంత్రి శ్రీ వి. కృష్ణమీనన్ ఈ రోజున ఒక మావాటివాని ఆహ్వానాన్ని అంగీకరించి సుభాష్ చంద్ర రోడ్‌లో కొంత దూరం వరకు ఏనుగపై ఎక్కి వెళ్ళారు.

శ్రీ మీనన్ ఏనుగపై ఎక్కగానే ఆయనతో కలసి వెడుతున్న రెండవ వ్యవసాయ మంత్రి డాక్టర్ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ "మరి నేనేం పాపం చేశాను" అని అన్నారు. మరి కొన్ని క్షణాల్లో ఆయన కూడా ఏనుగ పీనుపైన కన్పించారు. ఇది చూచి రోడ్డు కిరువైపులా నిల్చుని ఉన్న జనం వాడ్డ్యానాలు చేశారు. ఉభయ మంత్రులు ఐదు నిమిషాల సేపు స్వారీ చేశారు.

ఇప్రంగోల్, జనవరి 6

మధ్య ఇప్రంగోల్‌లో ఈ రోజున జరిగిన ఒక ప్రేలుడు ప్రమాదంలో [illegible] సం 20 మంది దైనా మరణించి ఉండవచ్చు విశ్వసించే బడుతున్నది.

వ్యవసాయ ఉపసంఘ నివేదికకు కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదం

భూ సంస్కరణల వల్ల ఉత్పత్తి పెరిగి తీరుతుందని ఉద్ఘాటన

అభయంకరనగర్, జనవరి 6

భూ సంస్కరణలకు సంబంధించిన శాసన కార్యక్రమం 1959 సంవత్సరాంతం నాటికి పూర్తిచేయాలని, కమతాలకు గరిష్ఠ పరిమితిని నిర్ణయించటానికి, మిగులు భూమిని పంపిణీ చేయటానికి సంబంధించిన కార్యక్రమాన్ని మూడేళ్లలో పూర్తి చేయాలని సిఫార్సు చేస్తూ కాంగ్రెస్ వ్యవసాయోత్పత్తుల ఉపసంఘం సమర్పించిన తుది నివేదికను వర్కింగ్ కమిటీ ఈ రోజున ఆమోదించినది.

ఈ నివేదికపై రేపు మధ్యాహ్నం సమావేశంలో ఎ.ఐ.సి.సి. ప్రతినిధులు ఇష్టాగోష్ఠి చర్చ జరపగలరని భావించబడుతున్నది.

ఈ విషయానికి సంబంధించి విషయ నిర్ణయ కమిటీకి తీర్మానం సమర్పించవలసిన అవసరం ఉన్నదా అనే విషయం ఈ చర్చ అనంతరం నిర్ణయించబడుతుంది.

భూసంస్కరణలవల్ల ఉత్పత్తి దెబ్బతినకపోవటం పోగా, తప్పనిసరిగా పెరిగి తీరుతుందని ఈ నివేదిక ప్రకటించినది.

భూసార పరిరక్షణ, ఇరిగేషన్, విత్తనాల సరఫరా, ఎరువుల సేకరణ, వ్యవసాయ పనిముట్లు సరఫరా విషయంలో కాంగ్రెస్‌వాదులు చేయవలసిన పనులను ఈ నివేదిక వివరంగా పేర్కొన్నది.

ఈ నివేదిక ఆఖరున వర్కింగ్ కమిటీ ఈ దిగువ సలహాలను చేర్చినది:

1. వ్యక్తిగత వ్యవసాయం అనే దానిని ద్వితీయ ప్రణాళిక సిఫార్సులకు అనుగుణంగా ఉండేటట్టు నిర్వచించాలి. 2. తన భూమిని మూడేళ్ళకు మించకుండా ఏదో కొంత నిర్ణీత కాలంవరకు ఎవడైనా సాగుచేయకుండా వదిలేసినట్టయితే దానిపై ఆయన హక్కు పండకుండాచేసి, పరిహారం ఇవ్వబడకుండానే ఆ భూమిని పంచాయితీల స్వాధీనం చేయాలి. భూసార పరిస్థితి కారణంగా ప్రతి ఏడు సాగుచేయలేని భూములకు మినహాయింపు ఇవ్వాలి. 3. గ్రామాలలోని ఉమ్మడి భూములు పంచాయతీ యాజమాన్యంలో ఉండాలి. సహకార సంఘాలద్వారా నిర్వహింపబడాలి. 4. దున్నేవానికి, ప్రభుత్వానికి మధ్య దళారీలు ఉండరాదు. వికలాంగులై వ్యక్తిగత వ్యవసాయంచేయలేనివారి భూములనుకూడా సహకార సేవా సంఘాలద్వారా సాగుచేయాలి. తమకుతామై వారు భూములను ఎవ్వరికీ కౌలుకివ్వటానికి అనుమతి ఇవ్వ

(మిగతా 4వ పేజీలో)

నెల్లూరు పట్టణంలో మరి 24 మంది అరెస్టు

నెల్లూరు, జనవరి 6

నెల్లూరు పట్టణంలో డిసెంబర్ ఆఖరు వారంలో పోలీసు కాల్పులు జరిగిన రాత్రినుంచి నేటివరకు రాత్రింబగళ్ళు పోలీసులు గస్తీ తిరుగుతూనే ఉన్నారు. క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 144 వ సెక్షన్ ప్రకారం నిర్బంధాలు కూడా ఇంకా ఇప్పటికీ అమలులో ఉన్నాయి.

నిన్నరాత్రి 24 మంది అరెస్టు చేయబడినారు. వారికి జామీన్ నిరాకరించి సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్ వారిని కస్టడీకి రిమాండ్ చేశారు.

ఈ అల్లర్లకు సంబంధించి ఇంతవరకు అరెస్టు చేయబడినవారి సంఖ్య 66వరకు పెరిగినది.

సైప్రస్, ఆల్జీరియా దేశాల విభజన ప్రమాదకరం

విదేశ వ్యవహారాలపై కాంగ్రెస్ మహాసభలో ప్రవేశ పెట్టనున్న తీర్మానం వివరాలు

అభయంకర నగర్, జనవరి 6

సైప్రస్, ఆల్జీరియా దేశాలను విభజించటానికి ప్రయత్నించటం అంటే పౌర జాతీయతనే భగంపరిచి, సమస్యా పరిష్కారాన్ని నిరోధించటమేనని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఈరోజున విదేశ వ్యవహారాలకు సంబంధించి రూపొందించిన చిత్తు తీర్మానంలో ఉద్ఘాటించినది.

అఖిలభారత కాంగ్రెస్ మహాసభలో ప్రవేశ పెట్టనున్న ఈ తీర్మానంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సైప్రస్, ఆల్జీరియాప్రజల స్వాతంత్ర్య హక్కును పూర్తిగా బలపరిచి, అందు నిమిత్తమై వారు సాగిస్తున్న పోరాటంపట్ల సానుభూతిని ప్రకటించినది.

"ఆఫ్రికాలో స్వాతంత్ర్యం విస్తరించటం, స్వతంత్ర రిపబ్లిక్‌గా గినీ అవతరించటం" పట్లహర్షాన్ని ప్రకటించిఅదేమాదిరి ఆఫ్రికాలో విదేశ పాలనతత్వం క్రింద మగ్గుతున్న ఇతర దేశాలకు కూడా త్వరలోనే స్వాతంత్ర్యం సిద్ధించగలదని వర్కింగ్ కమిటీ ఆ తీర్మానంలో ఆశాభావం వెల్లడించినది.

రాకెట్లు, అణ్వస్త్రాలతో సాధించబడిన మహా విజయాలను ప్రస్తావిస్తూ యుద్ధసాధనలుగా గాక, మానవ అభ్యున్నతి నిమిత్తమై వాటిని వినియోగించాలంటే ప్రపంచంలోని అన్ని రాజ్యాంగాల మధ్య, ప్రత్యేకించి శాస్త్రవిజ్ఞాన రంగంలో అందరికంటె ముందంజ వేసిన రాజ్యాలమధ్య సహకారం ఉండాలని వర్కింగ్ కమిటీ తన అభిప్రాయాన్ని వెల్లడించినది. స్వాతంత్ర్యాన్ని గోరే ప్రజలు సాగిస్తున్న పోరాటంపట్ల సానుభూతి ప్రకటించి సమస్యను శాంతియుతంగా పరిష్కరించుకొనటానికి ప్రయోజనాన్ని పోర్చుగల్ ప్రభుత్వం అదమరు ఇప్పటైనా గుర్తిస్తుందని ఆశిస్తున్నామని వర్కింగ్ కమిటీ తీర్మానంలో అన్నది.

దీనికి ముందు తీర్మానంలో విదేశ వ్యవహారాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం పట్ల వర్కింగ్ కమిటీ తన విశ్వాసం ప్రకటించినది.

దేశ సర్వతోముఖాభివృద్ధికి ఐక్యత ఒక్కటే మార్గం

నాగపూర్‌లో శివాజీవిగ్రహాన్ని ఆవిష్కరిస్తూ ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

నాగపూర్, జనవరి 6

దేశ ఐక్యాన్ని సుస్థిరం చేయాలని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు ఇక్కడ ఉద్బోధించారు. భారత జాతిని బలసంపన్నమైనదిగాను, సంపన్న సమృద్ధమైనదిగాను చేయడానికి ఐక్యం కంటె మరొక మార్గం లేదని ప్రధాని అన్నారు.

ప్రధాని నేడు ఇక్కడ ఛత్రపతి శివాజీ మహారాజ్ శిలా విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ భారత స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా ఉన్న ఛత్రపతి మహాశయుడు దేశానికి ఇచ్చిన దివ్యసందేశం ఇదేనని అన్నారు.

అశ్వారూఢుడైన ఛత్రపతి శివాజీ కాంక్రీట్ విగ్రహము శివాజీ పైనార్ట్ లితో వర్క్స్ ముద్రణాలయ భవనం గోపురంపైన నిలిచి ఉన్నది. 64 అడుగుల ఎత్తు గోపురంపై ఉన్న ఈ 15 అడుగుల ఎత్తు కాంక్రీట్ విగ్రహముఢిల్లీ నివాసిఐన శ్రీ సదాశివసాలేచే నిర్మించబడింది. విగ్రహం బరువు తగ్గించటానికి గాను దాన్ని కాంక్రీట్‌తో నిర్మించారు.

ఈ విగ్రహాన్ని ఆవిష్కరిస్తూ శ్రీ నెహ్రూ ఇలా అన్నారు: "శివాజీ మహారాజ్ దేశమంతటి స్వాతంత్ర్యం కోసం పోరాడినారు కాని, ఏదో ఒక ప్రాంతం స్వాతంత్ర్యంకోసం పోరాడలేదు. భారతదేశ చరిత్రలోని శివాజీ వంటివారు పుట్టిఉండలేదు. ఆయన పరాక్రమంతో దేశంలో ఒక నూతన యుగం ప్రారంభమైంది. ఆ మహాశయుడు ప్రారంభించిన స్వాతంత్ర్య పోరాటం పదేళ్ళక్రిందట స్వాతంత్ర్య సిద్ధితో సమాప్తమైంది. ఈ మహావీరుడు జనతకు ఇచ్చిన సందేశానికి ఈనాడు మనం అమితమైన ప్రాముఖ్యం ఇవ్వవలసి ఉన్నది. ముఖ్యంగా దేశాన్ని సంపద సమృద్ధం చేసే యాత్రలో మనం పురోగమిస్తున్న సమయాన ప్రకాలంలోనూ లేని ప్రాముఖ్యం ఇప్పుడు ఈ వీరుని సందేశానికి కలుగుతున్నది. భారతదేశంలో మహా ప్రతిభావంతులైన వారు, మహా నాయకులు, మహా వీరులు అనేకులు ఉద్భవించారు. కాని మన దురదృష్టవశాత్తు వారు దేశానికి ఐక్యం చేకూర్చడానికి బదులు, దేశాన్ని సంపన్నంచేసే పంథాలో నడిపించడానికి బదులు తమలోదాము కలహించి దేశాన్ని విదేశీయులపాలు చేశారు. మూడు రోజులక్రిందట నేగదా రిపబ్లిక్ యూనియన్ చంద్రమండలానికి రాకెట్ పంపినది! అంతరిక్షంలోని గ్రహాలను జయించడం కోసం ప్రపంచము ఆకాశం వైపు దృష్టులు సారిస్తున్న సమయాన కేవలమూ ఈ దేశపు సమస్యలను గూర్చి కాని దేశంలోఏదో ఒక ప్రాంత సమస్యలను గూర్చికాని, ఆపాంతర సమస్యలను గూర్చి మనం ఎలా విచారిస్తూ మనం ఎల్లా ఉండగలము" అని శ్రీ నెహ్రూ ఉపన్యసించారు.

శివాజీ పైనార్ట్స్ లితో వర్క్స్ ముద్రణాలయ భవనం డాబా శిఖరం మీద నుంచి శ్రీ నెహ్రూ చేసిన ఈ ప్రసంగాన్ని 50 వేల మంది ప్రజలు విన్నారు. డాబా మీద నూరు మంది మాత్రమే ఉన్నారు. మహా జనం

(మిగతా 4వ పేజీలో)

కేంద్ర, రాష్ట్ర ఉద్యోగుల వేతనాలలో వ్యత్యాసాలు తొలగించబడాలని ప్రధాని నెహ్రూ ఉద్ఘాటన

నాగపూర్, జనవరి 6

ఒకే రకమైన పనిచేసే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల వేతనాలలో వ్యత్యాసాలు ఉండాలన్న సూత్రాన్ని తాము విశ్వసించటట్టు ప్రధాని నెహ్రూ నే డిక్కడ వెల్లడించారు.

ప్రస్తుతం అమలులో ఉన్న తేడాలను తొలగించటం వెంటనే సాధ్యంకాదని, కాకపోతే, సమానమైన పనిచేసేవారికి సమాన వేతనాలను ప్రభుత్వం ఇచ్చే రోజు వస్తుందని తాము భావిస్తున్నామని ప్రధాని నెహ్రూ అన్నారు.

విదర్భలోని "లఘువేతన సర్కారి కర్మచారి సంఘం" యాజమాన్యాన ఇక్కడ జరిగిన తక్కువ వేతన ప్రభుత్వోద్యోగుల అఖిల భారత సమావేశంలో ప్రసంగిస్తూ ప్రధాని నెహ్రూ పై అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. సమావేశానికి దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి రమారమి 200 మంది ప్రతినిధులు హాజరైనారు.

ప్రధాని నెహ్రూ ప్రసంగిస్తున్న సమయంలో బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వై. బి. చవాన్ సమావేశంలో ఉన్నారు.

పై సమావేశం ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ టి. సి. నిరాలే ప్రధాని నెహ్రూకు స్వాగతం చెబుతూ, కేంద్ర వేతనాల సంఘం సిఫారసులను రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా విస్తరింపచేయాలని కోరారు.

కంఖపు చెప్పులతో చేయబడిన పాదుల నమూనాలను సమావేశం కార్యకర్తలు ప్రధాని నెహ్రూకు బహూకరించారు. వాటిని చూసి మురిసిపోయిన ప్రధాని వాటి మనిషానాన్ని అమితంగా అభినందించారు.

వాస్తవిక దృక్పథంతో ప్రణాళికా లక్ష్యాల నిర్ణయం

శ్రీ శ్రీమన్నారాయణ సలహా

అభయంకర్ నగర్, జనవరి 6

తృతీయ ప్రణాళికలో ఏయే అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలనే విషయాన్ని పరిశీలించేటప్పుడు ప్రజల జీవన ప్రమాణాలను ఒక కనీస స్థాయి వరకైనా వృద్ధి పరచటం అవసరమన్న విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీ శ్రీమన్నారాయణ అన్నారు.

ఉదాహరణకు తృతీయ ప్రణాళిక ముగిసే నాటికి మంచి నీటి సరఫరా, స్కూలు, పక్కా రోడ్డులేని గ్రామం దేశంలో ఒక్కటి కూడా ఉండరాదని ఆయన అన్నారు.

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ జర్నల్ "ఇకనామిక్ రివ్యూ" ప్రత్యేక సంచికలో ప్రణాళికా విధానం అనే శీర్షికతో వ్రాసిన ఒక వ్యాసంలో శ్రీ శ్రీమన్నారాయణ పై అభిప్రాయాలను వెల్లడించారు. నా అవసరాలను తీర్చటానికి ప్రయత్నం జరుగుతున్నది అనే అభిప్రాయం సామాన్య మానవునికి కల్గిన నాడే ప్రణాళిక పట్ల వారిలో ఆసక్తిని కల్గించటం సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

ప్రణాళిక కేవలం వ్యవసాయాన్నో, లేక కేవలం పరిశ్రమలనో ప్రాతిపదికగా కొనుగొని రూపొందించ కూడదని, వ్యవసాయం, పరిశ్రమలు రెండింటిని ప్రాతిపదికగా చేసుకొని దేశమంతటా కొత్త వ్యవసాయ క్షేత్రాలు, లఘు పరిశ్రమలు, వర్క్ షాపులు ప్రారంభించాలని శ్రీమన్నారాయణ అన్నారు. మన ఆర్థిక వ్యవస్థకు గట్టి పునాదులు వేయాలంటే అప్పుడే సాధ్యమవుతుందని ఆయన అన్నారు.

వచ్చే ప్రణాళిక గత రెండు ప్రణాళికల కన్న అనేక విషయాలలో మెరుగుగా ఉండగలదని ఆయన అన్నారు.

ప్లానింగ్, అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ పంచాయతీని, సహకార సంఘాన్ని, గ్రామీణ విద్యాలయాన్ని ప్రాతిపదిక యూనిట్లుగా చేయటం అవసరమని ఆయన అన్నారు.

విశ్వావసు నామ సంవత్సరం

బుధవారం, జనవరి 7, 1959

మార్గశిర బ॥ త్రయోదశి

త్రయోదశి మ॥ 2-32

జ్యేష్ఠ సా॥ 4-22

వర్జ్యం రా॥ 12 మ॥ 1-32 వ

ఆంధ్రజనత

టెలిఫోన్ నెంబర్లు

సంపాదక వర్గం: 4808

మేనేజ్‌మెంట్: 4950

బుధవారం, జనవరి 7, 1959

సోషలిస్టు ధ్యేయం

భూవసతికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలన్న ప్రతిపాదనను కాంగ్రెస్ వాదులలో కొందరు వ్యతిరేకించటం ఆశ్చర్యకరమే.

భూ సంస్కరణలను మాత్రమే గాక, ప్రభుత్వ రంగం విస్తరణను, ప్రయివేటు పరిశ్రమల లాభాలను పరిమితం చేయాలన్న ప్రతిపాదనను, తదితర అభ్యుదయకర విధానాలను వ్యతిరేకించే వారు నేడు కాంగ్రెస్‌లో ఉన్నారు.

సోషలిస్టు సూత్రాలను అనుసరించి కేంద్ర,రాష్ట్రప్రభుత్వాలు రూపొందిస్తున్న ఇట్టి విధానాలను కాంగ్రెస్ వాదులు ప్రతిఘటించటానికి ముఖ్యంగా మూడు కారణాలు కనిపిస్తున్నవి. ప్రభుత్వ విధానాలను అపార్థం చేసుకొనటం వీటిలో మొదటిది. ఇందుకు ఉదాహరణగా భూ వసతికి గరిష్ఠప్రమాణాన్ని నిర్ణయించాలన్న ప్రతిపాదనను పేర్కొన వచ్చును. భూమిపై ప్రస్తుతం వస్తున్న ఆదాయాన్ని ఆధారం చేసుకొని భూ వసతికి గరిష్ఠ పరిమితిని నిర్ణయించాలని ప్రభుత్వం నిశ్చయించినది. గరిష్ఠ పరిమితి నిర్ణయానికి ప్రస్తుత నికరాదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొనటం వల్ల భూ సంస్కరణల ద్వారా వ్యవసాయ ఆదాయాన్ని పరిమితం చేస్తున్నారని పెక్కుమంది భావించటం జరుగుతున్నది. కాని, ఇటీవల ప్రధాని శ్రీ నెహ్రూ చెప్పినట్టు, ఇది నిజం కాదు. ప్రభుత్వం ఒక వ్యక్తికి ఉండవలసిన భూ వసతిని పరిమితం చేయదలచుకొన్నదే కాని, భూమిపై వచ్చే ఆదాయాన్ని కాదు. రైతు భూమి నుంచి వచ్చే ఆదాయాన్ని వృద్ధిచేసుకొనటానికి ఎట్టి అభ్యంతరం లేదు. ఇటీవల మన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ తిమ్మారెడ్డిగారు అవసరమైన సదుపాయాలను కల్పించిన పక్షంలో ఒక ఏడాదిలో ఫల సాయాన్ని ఎకరాకు మూడు రెట్లు పెంచటం గగనం కాదన్నారు. అంటే ప్రస్తుతం తెలంగాణాలో ఉన్న భూ సంస్కరణలను భాయం చేసినప్పటికీ గరిష్ఠ భూవసతి గల కాముడు తన ఆదాయాన్ని పది పేల రూపాయలకు పైగా వృద్ధి చేసుకొనవచ్చునన్నమాట. ఫలసాయాన్ని వృద్ధి చేసుకొనటంలో రైతుకు సర్వవిధాలా సహాయ పడాలన్నదే ప్రభుత్వ లక్ష్యం కూడా. ప్రభుత్వం సూచిస్తున్నట్టు వ్యవసాయదారులు సమిష్టి వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పుకొన్న పక్షంలో హరికి ఇంకా హెచ్చుగా ఆదాయాభివృద్ధి కనిపిస్తుంది. భూ సంస్కరణల అంతిమ లక్ష్యం కూడా ఇదే. ఈ విషయాన్ని చాలా మంది గుర్తించటం లేదు.

భూ సంస్కరణల పంటి విధానాలకు కాంగ్రెస్ సంస్థలో కొంత వ్యతిరేకత కానరావటానికి రెండవ కారణం కాంగ్రెస్‌లో సోషలిస్టు సిద్ధాంతాలను వ్యతిరేకించే వారుకొందరు ఉండటమే. ఇక మూడవ కారణం ఏమిటంటే కాంగ్రెస్ తన సోషలిస్టు ధ్యేయాన్ని స్పష్టంగా, కచ్చితంగా, ఎట్టి సందేహాలకు తావులేని విధంగా ప్రకటించకపోవటం. ఈ పని జరిగినట్లయితే, సోషలిస్టు విధానాలను వ్యతిరేకించే వారికి స్థానం ఉండదు. దేశాన్ని శరవేగంగా అభివృద్ధి చేయాలన్నా, ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలన్నా మనం సోషలిస్టు సూత్రాల కనుగుణ్యంగా పురోగమించక తప్పదు. ప్రజాస్వామిక పద్ధతులలో సోషలిస్టు లక్ష్యాన్ని సాధించగల పార్టీ కాంగ్రెస్ తప్పించి దేశంలో వేరొకటి కానరాదు. అందుచేత, కాంగ్రెస్ తన ధ్యేయం గురించి కచ్చితంగా, స్పష్టంగా ప్రకటించటం ఎంతైనా అవసరం. అసలు పార్టీ పేరులోనే "సోషలిస్టు" అన్న పదాన్ని చేర్చి, ఇకమీదట "ఇండియన్ సోషలిస్టు కాంగ్రెస్" అని వ్యవహరిస్తే మరీ మంచిది.

డల్లెస్-మికోయాన్ సమావేశం

వాషింగ్‌టన్, జనవరి 5

సోవియట్ ఉప ప్రధాని శ్రీ మికోయాన్ నేడిక్కడ విదేశాంగ శాఖ కార్యాలయంలో శ్రీ డల్లస్‌ను కలుసుకొన్నారు.

అమెరికాలో రెండు వారాలపాటు అనధికార పర్యటన జరపటానికి గాను శ్రీ మికోయాన్ నిన్ననే ఇక్కడకు వచ్చారు.

విదేశాంగ శాఖ కార్యాలయం ఐదవ అంతస్తులో రాజకీయ వేత్తలను ఆహ్వానించటానికి ఏర్పాటు చేయబడిన గదిలో ఉభయ దేశాల నాయకులు కలుసుకొన్నారు. సోవియట్ రాయబారి శ్రీ మెన్షికోవ్‌తో సహా ఆయన గదిలో వేచి ఉండగా శ్రీ డల్లెస్ వచ్చారు. శ్రీ డల్లెస్ గదిలోకి వచ్చిన వెంటనే కరస్పర్శ చేయడంకోసం శ్రీ మికోయాన్ లేచి నుంచున్నారు. "మిమ్మల్ను చూడటానికి ఎంతో సంతోషం" అంటూ శ్రీ డల్లెస్ శ్రీ మికోయాన్‌తో కరస్పర్శ చేశారు. ఆ తర్వాత ముగ్గురూ కొంతసేపు సామాన్య సంభాషణ జరుపుకొన్నారు.

శ్రీ మెన్షికోవ్: శ్రీ మికోయాన్ వాషింగ్‌టన్ వస్తూ చలిగాలిని వెంట బెట్టుకొచ్చారని కొందరు అంటున్నారు.

శ్రీ డల్లెస్: ఆయనకోసం మాస్కో వాతావరణాన్ని సృష్టించాలని ప్రయత్నిస్తున్నాము!

అంతకు ముందు శ్రీ మికోయాన్ కారులో విదేశాంగశాఖ కార్యాలయానికి వచ్చినప్పుడు కొందరు హంగేరియన్ రాజకీయ ఖైదీలు నినాదాలు చేశారు.

"మికోయాన్! హంగరీ, కొరియాలను జ్ఞాపకం పెట్టుకో" "చేతులు రక్తంతో తడిసిన అతిథులు మాకు వద్దు",

"మికోయాన్! నీకు ఇంకా ఎంత రక్తం కావాలి" అని నినాదాలు చేశారు. ఆయన కారును కార్యాలయంలోకి పంపించటానికి సెక్యూరిటీ అధికారులు బ్రహ్మ ప్రయత్నం చేయవలసి వచ్చినది.

కైరోలో ఇటలీ ప్రధాని పర్యటన ప్రారంభం

కైరో, జనవరి 6

ఇటలీ ప్రధాని అమింటోర్ ఫాన్‌ఫానీ కైరోలో నేటినుంచి నాలుగు రోజులు పర్యటన ప్రారంభిస్తారు నాసర్‌తో జరపనున్న చర్చలలో శ్రీ ఫాన్‌ఫానీ యూరప్‌కీ, అరబ్ రాజ్యాలకి మధ్య సన్నిహిత సంబంధాలకు సంబంధించిన తన పథకాన్ని వివరించ గలరని భావించ బడుతున్నది.

పర్యటన సమయంలో రెండు ముఖ్య సంఘటనలు జరుగగలవు. (1) ఇటలీ సమైక్య అరబ్ రిపబ్లిక్ మధ్య సాంస్కృతిక ఒప్పందంపై సంతకాలు (2) కైరోలో మొట్టమొదటి ఇటాలియన్ సాంస్కృతిక మందిరానికి ప్రారంభోత్సవం.

తెలంగాణాలో మరో ఎనిమిది బస్సురూట్ల జాతీయకరణ

హైదరాబాద్, జనవరి 6

వరంగల్, నిజామాబాద్ జిల్లాలలో ఇంత వరకు ప్రైవేట్ యజమానులచే నిర్వహించ బడుతున్న కొన్ని బస్సు రూట్లను ప్రభుత్వ రోడ్డు రవాణా కార్పొరేషన్‌వారు స్వాధీనం చేసుకొంటారని కార్పొరేషన్ ప్రతినిధి ఒకరు నేడు పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

వరంగల్ జిల్లాలో రెండు రూట్లు, నిజామాబాద్ జిల్లాలో ఆరు రూట్లు స్వాధీనం చేసుకోబడతాయని ఆయన అన్నారు.

కార్పొరేషన్ వారు అదనంగా తెలంగాణా రూట్లలో 50 కొత్తబస్సులు, హైదరాబాద్‌లో 30 కొత్త బస్సులు వెంటనే ప్రవేశ పెట్ట బోతున్నారని కూడా ఆయన అన్నారు.

జాతీయం చేయబడిన కృష్ణా జిల్లాలోని బస్సురూట్లలో కూడా వచ్చే ఆరు నెలల్లో ప్రభుత్వం అదనంగా మరో 120 కొత్త బస్సులను ప్రవేశ పెడుతుందని ఆయన వెల్లడించారు.

ఖాదీ గ్రామోద్యోగ విద్యాలయంలో గవర్నర్ ప్రసంగం

స్వదేశ వస్తువులను ప్రచారంలోకి తేవాలని అధికారులకు సలహా

హైదరాబాద్, జనవరి 5

గ్రామీణ ప్రాంతాలలో స్వదేశీ వస్తువుల పట్ల అభిమానాన్ని పెంపొందించటానికి కృషి చేయాలని గవర్నర్ భీమ్‌సేన్ సచార్ జిల్లాకు స్థాయీ విస్తరణాధికారులకు నేడు ఉద్బోధ చేశారు.

శ్రీ సచార్ ఈ రోజు సాయంకాలం ఇక్కడ ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం విడ్కోలు సభలో ఉపన్యాసం చేశారు. ఈ సభకు రాష్ట్ర ప్లానింగ్ డెవలప్‌మెంట్ మంత్రి శ్రీ వి. బి. రాజు అధ్యక్షత వహించారు.

హైదరాబాద్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు వారి ఆధ్వర్యంలో నిర్వహింప బడుతున్న ఈ విద్యాలయం గ్రామీణ పరిశ్రమల గురించి విస్తరణ అధికారులకు శిక్షణ నిస్తుంది.

ఖాదీ స్పిన్నింగ్ (అంబర్, కిసాన్ చరఖాల ద్వారా) ఖాదీ నేత, కుమ్మరి పని, దంపుడు బియ్యం, అగ్గిపుల్లల తయారీ, చేతి కాగితాల తయారీ మొదలగు పరిశ్రమలలో ఈ విద్యాలయం శిక్షణ గరుపుతుంది. సామూహిక ప్రార్థనలు, సంఘసేవ, సామూహిక చరఖాసూత్ర యజ్ఞం, వంట చేయటం, వడ్డించటం మొదలగునవి కూడా ఈ విద్యాలయంలో శిక్షణ పొందే వారి నిత్యకృత్యాలలో భాగాలు. నేటితో 130 రోజుల శిక్షణ పూర్తిచేసుకొన్న మొత్తం 77 మంది విస్తరణ అధికారులలో 32 మంది బొంబాయి రాష్ట్రవ్యులు, 24 మంది మధ్యప్రదేశ్ వారు కూడా ఉన్నారు.

ఈ అధికారులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న శ్రీ సచార్ వారు నిర్వహించవలసిన మహత్తర బాధ్యతలు ఉన్నాయని అన్నారు. గ్రామాలు సకలైశ్వర్యాలతో తులతూగాలంటే గ్రామీణ పరిశ్రమలు వృద్ధిపొందాలి. విస్తరణ అధికారులు ఈ పరిశ్రమలను అభివృద్ధిపరచి గ్రామీణ ప్రజాపోషణంలో వాటిపట్ల మక్కువను సృష్టించ గలిగితే గ్రామాల స్వరూపమే మారిపోగలదని ఆయన అన్నారు.

దీనిని సాధించటానికి అధికారులు నిస్వార్థ సేవాభావంతో, గ్రామప్రజలలో తాము ఒకరుగా ఉంటూ పని చేయవలసిందని గవర్నర్ అన్నారు. విశ్వాసానికి, నిజాయితీకి విస్తరణ అధికారులు ఆదర్శ ప్రాయులుగా ఉండాలని గవర్నర్ అన్నారు.

గవర్నరును ఆహ్వానిస్తూ శ్రీ వి. బి. రాజు వ్యవసాయ ప్రణాళికలో గ్రామీణ పరిశ్రమల అభివృద్ధికి ప్రముఖ స్థానమివ్వ బడుతుందని అన్నారు. విస్తరణ అధికారులకు శిక్షణ ఇవ్వబడిందని గ్రామాలు స్వయం సమృద్ధిని సాధించటానికి వారు పునాదులు వేస్తారని ఆశించబడుతున్నదని ఆయన అన్నారు.

ఆరంభంలో విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీ పి. పాలిరెడ్డి సంస్థ కార్యకలాపాల గురించి నివేదిక సమర్పించారు.

కమ్యూనిస్టుపార్టీ రాష్ట్ర కమిటీ

హైదరాబాద్, జనవరి 6

భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ కమిటీ కార్యదర్శిగా శ్రీ సి. రాజేశ్వరరావుగారు తిరిగి ఎన్నికైనారు.

నిన్న ఖమ్మం మెట్టులో సమావేశమైన పార్టీ రాష్ట్ర కమిటి సభలో 21 రితో హాజరైన కార్యవర్గ సభ్యులు కూడా ఎన్నికైంది. ఈ కార్యవర్గంలో శ్రీయుతులు సి. రాజేశ్వరరావు, పి. సత్యనారాయణ, రావినారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, పి. సుందరయ్య, టి. విరూపాక్షరావు, హనుమంతరావు, సి. ఎన్. రాయుడేవరావు, ఎన్. రాజశేఖర్, జి. ఎల్లమందారెడ్డి, ఎస్. అప్పారావు, డి. వెంకటేశ్వరరావు, కె. వెంకయ్య, కె. గోపాల్ రావు, ఎన్. రామారావు, కె. విజయకుమార్, గిరిప్రసాద్, కె. ఎల్. నరసింహం, మక్దూమ్ మోహియుద్దీన్, జి. జాపనయ్య, జి. రాధాకృష్ణమూర్తిగారలు సభ్యులు. మొదటి 8 మంది కార్యవర్గ సచివాలయంగా పని చేస్తారు.

ఎన్. జి. ఓ.ల కనీస కోర్కెలు

రాష్ట్ర సంఘం కార్యదర్శి ప్రకటన

హైదరాబాద్, జనవరి 5

నాన్ గెజిటెడ్ ఉద్యోగుల కొత్త వేతనశ్రేణులకు సంబంధించి, జనవరి 31వ తేదీలోగా ప్రభుత్వం తమ కనీస కోర్కెలను పరిశీలించాలని రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం ప్రకటించినది.

సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. శ్రీరాములు నేడొక పత్రికా ప్రకటలో ఈ విషయం వెల్లడించారు. తగు చర్యలను గైకొనే నిమిత్తం కార్యాచరణ సంఘం ఈ నెల పదవ తేదీన సమావేశం కాగలదని ఆయన తెలియజేశారు. ఉద్యోగుల కష్టనష్టాలను వినటానికి ముఖ్యమంత్రి నిరాకరించటం శోచనీయమనీ, ఇంతటి ముఖ్యమైన సమస్యకు సంబంధించి తుది నిర్ణయాలను చేయబోయేముందు ఉద్యోగుల ప్రతినిధులను సంప్రతించి ఉండవలసిందనీ, తగుమార్పులను సూచిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శికి విజ్ఞాపన పత్రం సమర్పించామని ఆయన తెలియజేశారు. ఈ విషయంలో ఇతర సంఘాలు సహకరించటానికి అంగీకరించాయని ఆయన తెలియజేశారు.

సామూహికాభివృద్ధి కార్యక్రమ ఫలితాలు

మదింపు చేయడానికి రాష్ట్రంలో సమితి ప్రతినిధివర్గం పర్యటన

హైదరాబాద్, జనవరి 5

సామూహికాభివృద్ధి కార్యక్రమంవల్ల కలిగిన ఫలితాలను మదింపు చేయడానికి గాను భారత దేశం వచ్చిన ఐక్యరాజ్య సమితి ప్రతినిధివర్గంవారు నేడు ఇక్కడకి విచ్చేశారు. మొదట వారు ఆంధ్రప్రదేశ్‌లో 5 రోజులు పర్యటించి, తరువాత ఇతర రాష్ట్రాలలో పర్యటిస్తారు. కెనేడియన్ కామన్వెల్త్ ఫెడరేషన్ అధినేత ఈ ప్రతినిధి వర్గానికి నాయకత్వం వహిస్తున్నారు.

లండన్ విశ్వవిద్యాలయంలో సామూహికాభివృద్ధి శాఖ ప్రొఫెసర్ డాక్టర్ మార్గరెట్ రీడ్, ప్యారిస్ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ వ్యవస్థప్రొఫెసరు రేనిడ్యూమాంట్ గారలు ఈసంఘంలో సభ్యులు. ఓజైకీ కార్యదర్శి.

సామాజికాభివృద్ధి కార్యక్రమాన్ని గూర్చి వారు సర్వతోముఖంగా విచారణ చేస్తారు. భారత దేశ పర్యటన పూర్తి అయిన తర్వాత పాకిస్తాన్‌లోనూ, సింహళంలోనూ పర్యటించి ఈ మూడు దేశాలలో సాధించబడిన అభివృద్ధి విషయమై ఐక్యరాజ్య సమితికి నివేదిక సమర్పిస్తారు.

హేమర్‌షెల్డ్ కైరో రాక

కైరో, జనవరి 5

ఐక్యరాజ్యసమితి కార్యదర్శి డాగ్ హేమర్‌షెల్డ్ ఈ రోజున సౌదీ అరేబియా నుంచి ఇక్కడికి వచ్చారు. శ్రీ హేమర్‌షెల్డ్ ప్రస్తుతం మధ్యప్రాచ్య దేశాలలో పర్యటిస్తున్నారు.

1950 తర్వాత జరిగిన భూమి అన్యాక్రాంతాలు చెల్లవని ప్రకటించాలి

ప్రభుత్వానికి వ్యవసాయ కూలీ కాంగ్రెస్ విజ్ఞప్తి

బందరు, జనవరి 4

ఈ నెల 1వ తేదీ సాయంత్రము శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారి షష్టిపూర్తి హాలులో ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కూలీ కాంగ్రెస్ మహా సభ జరిగినది. సభను శ్రీ బి. యస్.మూర్తి పార్లమెంటరీ కార్యదర్శిగారు ప్రారంభించారు. శ్రీ మూర్తిగారు వ్యవసాయ కూలీల భవితవ్యం, వారి అభ్యున్నతిని గురించి మాట్లాడారు.

తరువాత సభాధ్యక్షులు శ్రీ వి. సి. కేశవరావుగారు ఇలా ప్రసంగించారు:

"వ్యవసాయ కూలీలు దేశ జనాభాలో 60 శాతం కంటే ఎక్కువగా ఉన్నారు. వారి ఆర్థిక, సాంఘిక, విద్యాభివృద్ధికి ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ చూపడం అవసరం. మన దేశ జనాభాలో 5 శాతం భూమిలో 1/3 వంతును స్వాధీనం చేసుకున్నారు, మరో విధంగా చెప్పాలంటే జనాభాలో రెండు ఎంతులు 15 శాతం భూమిని మాత్రమే సేద్యం చేస్తున్నారు. ఈ విధంగా భూమి కొద్దిమంది భూస్వాముల క్రింద నున్నది. ఏ వృత్తి లేక కమ కష్టాన్ని వ్యవసాయ వృత్తికే ధారపోసి కేవలం వ్యవసాయ కూలి మీదనే ఆధార పడియున్న వారు 100కి 19 మంది గలరు. వారికి సంవత్సరంలో 6 నెలలు మాత్రమే పని ఉంటుంది. ఇటువంటి వ్యవసాయ కూలీలకు సంవత్సరమంతా పని కల్పించాలంటే వారిలో చేతి వృత్తులు పెంపొందించవలెను. వ్యవసాయ కూలీ మీదనే ఆధారపడు వారు భూసంస్కరణలఅనంతరము భూమిని పంచిపెట్టుట ప్రభుత్వము యొక్క సాంఘిక న్యాయము కనుక ప్రభుత్వము భూ సంస్కరణలు అమలు జరిపి మిగిలిన భూమిని వ్యవసాయ కూలీలకు యివ్వాలి. ప్లానింగ్ కమిషన్ నిర్ణయ ప్రకారము సంవత్సరమునకు 3600/- రూపాయలు ఆదాయము వచ్చుభూమిని మాత్రము గరిష్ఠ ప్రమాణముగా నిర్ణయించాలి భూమిమీద దున్నే వారికే వారిపై పన్ను వుండేటట్టు చేయాలి. వ్యవసాయ కూలీలకు లంఖిరే కూలి పన్నులు స్వల్పము. ప) భూ త్వము వారు నిర్ణయించిన కనీస వేతనాలచట్టం వ్యవసాయ కూలీలకు ఉపకరించుట లేదు. వ్యవసాయ కూలీని నిర్ణయించుటకు దానిని దేశ వ్యాప్తముగా అమలు జరుపుటకు ప్రభుత్వము వెంటనే శ్రద్ధ తీసుకొనవలెను. వ్యవసాయ కూలీలకు చేతివృత్తులు కల్పించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడ వలెను. వ్యవసాయ కూలీలు చాలీచాలని కూలితో నానా బాధలు పడుచున్నారు. వారి ఆర్థిక, సాంఘిక, విద్యాభివృద్ధులకు తోడ్పడుట ప్రభుత్వ ధర్మము."

తరువాత శ్రీ సంబూరి శ్రీనివాసరావు (ఎమ్.ఎల్.ఏ.) ఎస్. నాగప్ప, దాసరి సంజీవరావు, శ్రీ వెంకట్రామయ్య, శ్రీ మండలి కృష్ణారావు (ఎమ్.పి.), శ్రీ కొత్తూరు ప్రసాదరావు, శ్రీ ఆళ్ల రామకోటయ్య, శ్రీ గుంటూరు రాజు, శ్రీ రత్న జోసఫ్‌గార్లు మాట్లాడారు. తరువాత ఈ క్రింది తీర్మానములు ఆమోదించ బడినవి.

1. భూ సంస్కరణలు, వ్యవసాయ కూలీ రేట్లు మున్నగు ప్రధాన సమస్యలు కేంద్ర ప్రభుత్వమునకు సంబంధించి యున్నవి. ఇట్టి సమస్యలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తేవటానికిగాను చాలాకాలం నుంచి వ్యవసాయ కూలీ సంఘములో కృషి చేయుచున్న శ్రీ వి. సి. కేశవరావుగార్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కూలీ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఆమోదిస్తూ తీర్మానించ బడినది.

2. ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కూలీ కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులను నియమించుటకు అధ్యక్షునికి సంపూర్ణ అధికారము ఇవ్వబడినది.

3. సోషలిస్టు సమాజ స్థాపనకు అధికారోత్పత్తికోసం భూ సంస్కరణలు అమలు జరపటానికి దృఢంగా నిశ్చయించిన భారత జాతీయ కాంగ్రెస్‌ను, ఆంధ్ర ప్రభుత్వమును యీ సభవారు హృదయ పూర్వకముగా అభినందిస్తున్నారు. కాని భూ స్వాములందరు రానున్న భూ సంస్కరణలను దృష్టిలో పెట్టుకొని భూములను బినామీ క్రాంతము చేశారు. అందువల్ల 1950 సంవత్సరమునకు తరువాత చేసిన అన్యాక్రాంత భూములను రద్దుచేస్తూ భారత ప్రభుత్వము నిర్ణయించిన ప్రకారము సంవత్సరమునకు, 3600/ రూపాయలు ఆదాయము వచ్చు భూమిని గరిష్ఠ ప్రమాణంగా భూ సంస్కరణలు వెంటనే అమలు జరుపవలసినదిగా ప్రభుత్వమును ఈ సభవారు కోరుచున్నారు. వ్యవసాయ కూలీ కనీసవేతనాలను నిర్ణయించటానికిగాను ఆంధ్ర ప్రభుత్వము ఒక కమిటీని నియమించినందుకు ప్రభుత్వమును ఈ సభవారు అభినందిస్తున్నారు. సదరు కమిటీ వీలైనంత త్వరలో వ్యవసాయ కూలీల కనీస వేతనములను రాష్ట్ర వ్యాప్తముగా నిర్ణయించి వాటిని అమలు జరపవలెనని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించ బడినది.

5. వ్యవసాయ కూలీలు బంజరు భూములను ఆక్రమించుకొని వాటిని సాగుచేస్తూ ఆహార ధాన్యాదులను అధికంగా పండించి దేశములోని ఆహార కొరతను తీరుస్తున్నారు. ఈ బంజరు భూములమీద గ్రామ కరణములు అధికముగా పెన్షాలీలు విధిస్తూ వాటిని ఆక్రమించుకొన్న వారిని నానాబాధలు పెట్టుతున్నారు. ఆహార ధాన్యాదులు పండించు ఆక్రమణ భూములపై ఏలాటి పెనాల్టీలు వేయరాదనీ, వాటిపై మామూలు భూశిస్తు విధించవలెనీ, వాటికి వెంటనే పట్టాలు ఇప్పించవలెనని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించటమైనది.

6. ఫీల్డు లేబరు సొసైటీలలోని సభ్యులకు పూర్వపు జి. ఓ. నెం. 1142 ప్రకారము ఒక్కొక్క సభ్యునికి 2.5 ఎకరముల భూమిని ప్రభుత్వము వారు ఇస్తున్నారు. ఈవిధముగా దానిని సంఘ సభ్యులు చాలా కాలము నుంచి అనుభవిస్తున్నారు. ఈ మధ్య గవర్నమెంటు జి. ఓ 1407 ప్రకారము సభ్యునికి ఒక ఎకరము కంటే యివ్వటానికి వీలు లేదని జారీచేయబడిన జి.ఓ. ను రద్దు పరచి పూర్వ జి.ఓ. ను సంఘ సభ్యులకు వర్తింప జేయాలని, ఈ లోగా ఆ భూమిలేజుకు యివ్వవలసినదిగా ప్రభుత్వమునుకోరుతూ తీర్మానించటమైనది. గ్రామములలో చెరువులు, వాగులు మున్నగు వాటిలో చేపలు పట్టుకొనే హక్కు గ్రామ పంచాయితీలకు ఇవ్వడమైనది. వాటిలో చేపలు పట్టుకొనుటకు ఫీల్డు లేబరు సొసైటీలకు, చేపలు పట్టుకొనేవారి కో-ఆపరేటివ్ సొసైటీలకు హక్కు యిప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించటమైనది.

శ్రీ ఎమ్. హనుమంతరావుగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

బెల్జియన్ కాంగోలో అల్లర్లు

30 మంది వరకు చనిపోయినట్టు వార్త

లియోపాల్డ్‌విల్లి, బెల్జియన్ కాంగో, జనవరి 5

దుకాణాలపై నిన్నరాత్రి దాడులు, లూటీలు సాగించిన ప్రదర్శకులపై ఆఫ్రికన్ సైనికులు ఈ రోజున ఇక్కడ కాల్పులు జరుపగా ముగ్గురు ఆఫ్రికన్‌లు చనిపోయారు. కాల్పులు మార్కెట్ స్క్వేర్‌లో జరిగినవి.

నిన్నరాత్రి జరిగిన దాడులలో ప్రదర్శకులు అనేక చోట్ల లూటీలు జరిపారు. అనేక దుకాణాలకు నిప్పంటించి ధ్వంసం చేశారు. ఈ సంఘటనలను పురస్కరించుకొని నగరంలో సేటి ఉదయం (కాల్పులకు ముందు)" హెచ్చరిక పరిస్థితి" ప్రకటించబడినది. దక్షిణ కాంగో రాష్ట్రంలోని (కాటంగా) కామినా నుంచి 40 మంది పారాచూట్ సైనికులు రప్పించ బడ్డారు. ఇక్కడికి ఎనభైమైళ్ళ దూరంలో ఉన్న థిస్ విల్లినుంచి అదనపు సైనిక దళాలు కూడా రప్పించబడినవి. అల్లర్లలో కొన్ని "ఇరవైల" మంది ఆఫ్రికన్‌లు 28 మంది యూరపియన్‌లు (స్త్రీలు, పురుషులు, పసిపిల్లలు కలిసి) గాయపడినట్లు పోలీసులు ప్రకటించారు.

తర్వాత వచ్చిన వార్తల ప్రకారం పోలీసులు జరిపిన కాల్పులలో 30 మంది వరకు చనిపోయినట్టు, 80 మంది గాయపడినట్టు తెలుస్తున్నది. అయితే యీ వార్తలు ఇంకా ధృవం కాలేదు.

దుకాణాల దహనం

అల్లర్లలో గ్రీక్, పోర్చుగల్ జాతీయులకు చెందిన దుకాణాలు తగులపెట్టబడటమే గాక పెట్రోల్ స్టేషన్‌లకు కూడా నిప్పుపెట్టటం జరిగినట్టు బ్రాజావిల్లినుంచి వచ్చిన వార్తలు తెలుపుతున్నవి. బ్రాజా విల్లి నగరం లియోపాల్డ్ విల్లి నగరానికి చాలా దేరువగా కాంగోపది ఆవలి వైపుర ఉన్నది. రాత్రివేళ దుకాణాలు తగులబడుతుంటే మంటలునది ఆవలి ఒడ్డుకు కనిపించాయట. (బ్రాజావిల్లి నగరం ఫ్రెంచి ఈక్వెటోరియల్ ఆఫ్రికా రాజధాని).

"అబాకో" ఉద్యమానికి సంబంధించిన ఒక సభను జరుగకుండా పోలీసులు నిరోధించటమే ఈ అల్లర్లకు కారణమని తెలుస్తున్నది. ఉద్యమ నాయకుడైన ఎమ్. కసాబువు అల్లర్ల సమయంలో ఎక్కడికో పారిపోయినట్టు, అతణ్ణి పట్టుకోటానికై అరెస్టు వారంటు జారీ చేయబడినట్టు కూడా తెలుస్తున్నది. నిరుద్యోగుల సంఖ్య ఎక్కువై వారిలో అసంతృప్తి ఈ అల్లర్లకు ముఖ్య కారణమని కూడా కొందరు అంటున్నారు.

హవానా అంతటా సైనిక శాసనం

హవానా, జనవరి 5

క్యూబాలో తిరుగుబాటు లేవనెత్తిన నాయకుడు డాక్టర్ ఫిడెల్ కాస్ట్రో ఈ రోజున హవానా రాష్ట్రం అంతటా "మార్షల్ లా" అమలు పర్చినట్టు ప్రకటించ బడినది. కారణాలు తెలియవు.

యించి వాటిని అమలు జరపవలెనని ప్రభుత్వమును కోరుచూ తీర్మానించ బడినది.

5. వ్యవసాయ కూలీలు బంజరు భూములను ఆక్రమించుకొని వాటిని సాగుచేస్తూ ఆహార ధాన్యాదులను అధికంగా పండించి దేశములోని ఆహార కొరతను తీరుస్తున్నారు. ఈ బంజరు భూములమీద గ్రామ కరణములు అధికముగా పెన్షాలీలు విధిస్తూ వాటిని ఆక్రమించుకొన్న వారిని నానాబాధలు పెట్టుతున్నారు. ఆహార ధాన్యాదులు పండించు ఆక్రమణ భూములపై ఏలాటి పెనాల్టీలు వేయరాదనీ, వాటిపై మామూలు భూశిస్తు విధించవలెనీ, వాటికి వెంటనే పట్టాలు ఇప్పించవలెనని ప్రభుత్వమును కోరుతూ తీర్మానించటమైనది.

6. ఫీల్డు లేబరు సొసైటీలలోని సభ్యులకు పూర్వపు జి. ఓ. నెం. 1142 ప్రకారము ఒక్కొక్క సభ్యునికి 2.5 ఎకరముల భూమిని ప్రభుత్వము వారు ఇస్తున్నారు. ఈవిధముగా దానిని సంఘ సభ్యులు చాలా కాలము నుంచి అనుభవిస్తున్నారు. ఈ మధ్య గవర్నమెంటు జి. ఓ 1407 ప్రకారము సభ్యునికి ఒక ఎకరము కంటే యివ్వటానికి వీలు లేదని జారీచేయబడిన జి.ఓ. ను రద్దు పరచి పూర్వ జి.ఓ. ను సంఘ సభ్యులకు వర్తింప జేయాలని, ఈ లోగా ఆ భూమిలేజుకు యివ్వవలసినదిగా ప్రభుత్వమునుకోరుతూ తీర్మానించటమైనది. గ్రామములలో చెరువులు, వాగులు మున్నగు వాటిలో చేపలు పట్టుకొనే హక్కు గ్రామ పంచాయితీలకు ఇవ్వడమైనది. వాటిలో చేపలు పట్టుకొనుటకు ఫీల్డు లేబరు సొసైటీలకు, చేపలు పట్టుకొనేవారి కో-ఆపరేటివ్ సొసైటీలకు హక్కు యిప్పించవలసినదిగా ప్రభుత్వమును కోరుతూ తీర్మానించటమైనది.

శ్రీ ఎమ్. హనుమంతరావుగారి వందన సమర్పణతో సభ ముగిసినది.

అణ్వస్త్ర నిషేధంపై అగ్రరాజ్య త్రయ సమావేశం

జెనీవాలో తిరిగి ప్రారంభం

జెనీవా, జనవరి 5

అణ్వస్త్ర పరీక్షల విరమణసమస్యపై ఇక్కడ జరుగుతున్న త్రయ రాజ్య సమావేశం 15 రోజుల విరామం తర్వాత నేడు తిరిగి ప్రారంభమైనది.

నేటి సమావేశం 90 నిమిషాలు జరిగినది. నేటి సమావేశంలో ప్రత్యేకించి ఏక అంశపైనా చర్చ జరగనప్పటికీ ఒప్పందానికి సంబంధించిన అనేక అంశాలపై కొద్దిపాటి చర్చ జరిగినట్టు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది. డిసెంబర్ 19వ తేదీన సమావేశంవాయిదా పడే నాటికి ఒప్పందానికి సంబంధించిన మొదటి నాలుగు పరిచ్ఛేదాలు ఆమోదించ బడినవి. ఈ వేళ సమావేశం ప్రారంభమయ్యే ముందు రష్యా ప్రతినిధి సెమన్ సారాస్కిన్, బ్రిటిష్ ప్రతినిధి శ్రీ డేవిడ్ ఆర్మ్స్ బైగోర్, అమెరికా ప్రతినిధి శ్రీ జేమ్స్‌వాడ్స్‌వర్త్‌గార్లు గంటసేపు ప్

లంచం పుచ్చుకున్న ప్రభుత్వాధికారి అరెస్టు

అవినీతి నిర్మూలన శాఖ పోలీసుల యుక్తి

హైదరాబాద్, జనవరి 5

ఒక వర్తకుని నుండి రూ 200 లంచం పుచ్చుకున్నందుకుగాను అసిస్టెంట్ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ శ్రీ రామారావును అవినీతి నిర్మూలన శాఖ పోలీసులు జనవరి 1వ తేదీన అరెస్టు చేశారు. పోలీసులు ఒక తంత్రం పన్ని లంచం పుచ్చుకున్న వెంటనే అధికారిని పట్టుకొని, అతడు లంచంగా పుచ్చుకొన్న 200 రూపాయలను వశపరుచుకొని ఆయనను అరెస్టు చేశారు.

ఈ వాణిజ్య పన్నుల అధికారి గ్లోబ్ బోన్ మిల్ వారిని 200 రూపాయలు లంచ మడిగినాడట. పన్ను చెల్లింపు విషయంలో మిల్లు లెక్కలను సరిచేయడానికి గాను ఆయన ఈ లంచమడిగాడని తెలుస్తున్నది. ఈ విషయం తెలియగానే మిల్లు యజమాని అవినీతి నిర్మూలనశాఖ పోలీసులకు సంగతి తెలియచేశాడు. మొదటి సమాచారం రిపోర్టు అందగానే పోలీసులు అధికారిని పట్టుకోడానికి ఒక తంత్రం పన్నారు. ఒక మేజిస్ట్రేటు 200 రూపాయల కరెన్సీ నోట్ల నంబర్లు గుర్తు పెట్టుకొని ఆ నోట్లను అధికారికి యివ్వాలిసిందని మిల్లు యజమానితో చెప్పాడు. మిల్లు యజమాని అలాగే చేశాడు. బయట వేచి ఉన్న పోలీసులు అధికారిని వెంటనే అరెస్టుచేసి అతడు పుచ్చుకున్న 200 రూపాయలు వశపరుచు కున్నారు. ధర్యాప్తు సాగుతున్నది. సొంత పూచీ మీద అధికారిని విడుదల చేశారు.

ఏలూరులో అల్లూరికి సన్మానం

ఏలూరు, జనవరి 5

కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా నియమించబడిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి గతవారం ఇక్కడ ఘనమైన సత్కారం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ఆర్థికశాఖ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో శ్రీ రాజుగారి సేవను ఉగ్గడించే సన్మాన పత్రా లనేకం జిల్లా, తాలూకా, మండల కాంగ్రెస్ కమిటీల పక్షాన సమర్పించ బడినవి. వర్తక మండలి, విద్యార్థి కాంగ్రెసు, యువజన కాంగ్రెసు మొదలైన సంస్థలు గూడా శ్రీ రాజుగారికి సన్మానపత్రాలు సమర్పించాయి.

ఆంధ్రప్రదేశ్ స్థాపనకు శ్రీ రాజుగారు చేసిన కృషికి రాష్ట్రం ఎంతైనా కృతజ్ఞత చూపవలసి ఉన్నదని సభాధ్యక్షులు శ్రీ బ్రహ్మానందరెడ్డిగారు అన్నారు. కార్మికశాఖ మంత్రి శ్రీ డి. సంజీవయ్యగారు గూడా రాజుగారికి ఉపన్యాసాలు అర్పించారు.

శ్రీ సత్యనారాయణరాజుగారు సవినయంగా సమాధాన మిస్తూ ఆంధ్రప్రదేశ్ స్థాపన ఏ ఒక వ్యక్తి కృషివల్ల జరిగింది కాదనీ, కొండా వెంకటప్పయ్య, కాళీనాథుని నాగేశ్వరరావ్, డాక్టర్ పట్టాభి సీతారామయ్య, బులుసు సాంబమూర్తి, పొట్టి శ్రీ రాములు, హరి సర్వోత్తమరావ్ మొదలైన ఆంధ్ర మహా నాయకుల కృషి, త్యాగం మూలకంగా యేర్పడిందనీ అన్నారు. ఆసియా ఖండంలోని ఇతర దేశాలవలె భారత దేశం నియంతల వశమౌతుందని ఎంత మాత్రమూ భయ పడ నక్కరలేదని, గాంధీజీ పుణ్యమంటూ ప్రజా స్వామ్యము, స్వేచ్ఛ సమానాధికములనీ, అవిభాజ్యములనీ భారతీయులు తెలుసుకున్నారని శ్రీ రాజుగారు అన్నారు.

కాంగ్రెసువారు రూపొందించిన భూ సంస్కరణల కార్యక్రమం ఆర్థిక స్వరాజ్య స్థాపనకు కాంగ్రెస్ తీసుకున్న వివిధ చర్యల సహజ పరిణామమేనని శ్రీ రాజుగారు అంటూ ఈ కార్యక్రమాన్ని కొనసాగించడంలో కాంగ్రెసుకు తోడ్పాలని ప్రజలను ఉద్బోధించారు.

అహమ్మదాబాద్, జనవరి 6

స్మారక చిహ్నాల సత్యాగ్రహం సందర్భంగా ఈ రోజున ఇక్కడ ఐదుగురు వలంటీర్లు (మహాగుజరాత్ జనతా పరిషత్తుకు చెందిన) అరెస్టు కాబడ్డారు.

ఇక్ష్వాకు రాజుల రాజధాని విజయపురి వైభవ సమున్నతి

నాగార్జున లోయ త్రవ్వకపు పనులలో బయలుపడిన వైనం

హైదరాబాద్, జనవరి 5

నాగార్జున లోయ త్రవ్వకం పనులలో క్రీ॥ శ॥ 3వ శతాబ్దిలో ఆంధ్ర దేశమును పరిపాలించిన ఇక్ష్వాకు రాజుల రాజధాని విజయపురి వైభవం బయటపడింది.

విశాలమైనకోట, ధానిచుట్టూ కందకము, సుందరమైన ద్వారాలు, సర్వసౌకర్య సంపన్నమైన రమ్యహర్మ్యాలు, క్రీడా భూములూ, కట్టడాలు, దేవాలయాలు బయట పడినవని 1957-58లో ప్రాజెక్టు కార్యకలాపాల నివేదిక తెలుపుతున్నది.

నాగార్జున కొండ ప్రాంతంలో త్రవ్వకపు పనులు నిర్ణీతకార్యక్రమాన్ని అనుసరించి సాగుతున్నవి. 1959 ఏప్రిల్ లోపుగా త్రవ్వకపు పనులన్నీ పూర్తి కావాలనీ, 1960 ఏప్రిల్ లోపుగా కార్యక్రమమంతా పూర్తి కావాలనీ నిర్ణయించబడింది.

నాగార్జున కొండను ఆకర్షణీయమైన యాత్రా కేంద్రంగా నూ, బహు అందమైన ప్రదేశంగాను చేయడానికి పని చురుకుగా సాగుతున్నదని నాగార్జునసాగర్ ప్రాజెక్టు ద్వితీయ సంవత్సర (1957-58) కార్యకలాపాల నివేదిక తెలుపు తున్నది.

1958-59లో లోయలో త్రవ్వకం పనులను పూర్తి చేయడంతోబాటు కొండమీద విశ్రాంతి మందిరము, క్యూరేటర్, నివాస గృహము, చిత్రవస్తు ప్రదర్శన శాల నిర్మాణం జరుగుతుంది.

1957-58 లో కొండమీదికి రోడ్డు పూర్తి ఐంది. ఛాయా చిత్రాలను, రాసాయిన ద్రవ్యాలను, పురావస్తువులను, మృణ్మయ పాత్రలు మున్నగు వాటిని ప్రదర్శించడానికిగాను మూడు భవనాలు నిర్మించ బడినవి. సిబ్బంది నివాస గృహాలకు, విశ్రాంతి గృహానికి, చిత్రవస్తు ప్రదర్శనశాలకు అంచనాలు తయారు చేయబడినవి. కొండమీద రెండు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి నిలయాలు పూర్తిచేయబడినవి. కొండ శిఖరంమీద బావి మరమ్మతు చేయబడుతున్నది.

ఈ కార్యకలాపాలకు మంజూరు చేయబడిన రూ 3,50,580 లో 1958 మార్చి వరకు 2,13,571 రూపాయలు ఖర్చయినవి.

పూర్వకాలంలో ఈ ప్రాంతంలో క్రొత్త రాతి పనిముట్ల పరిశ్రమ బాగా వర్ధిల్లుతూ ఉండినట్లు ఈ త్రవ్వకాలవల్ల తెలుస్తున్నది. పాతరాతియుగం నాటి పనిముట్లు గూడా అనేకం కనిపించాయి. ఈ ప్రాంతంలో పూర్వకాలపు మనుష్యుడు సాధించిన ఘన కార్యాలు ఈ త్రవ్వకాలలో కనిపించిన వస్తువుల మూలకంగా మనకు బాగా తెలుస్తుంది.

ఇక్ష్వాకుల దుర్గం

1957-58 లో కనిపించిన నిర్మాణాల్లో ఇక్ష్వాకురాజుల దుర్గం ముఖ్యమైనది. ఈ దుర్గం చుట్టూ మహత్తరమైన గోడ, కందకము, ద్వారాలూ, లోపలనైనికులబారకాసులు, చతురస్రాకారంలోఉన్న క్రీడాభూమి ఉన్నాయి. ఈ దుర్గం బయటపడడంవల్ల క్రీ॥ శ॥ 3వ శతాబ్దంలో ప్రాచీనాంధ్ర రాజుల పట్టణ నిర్మాణ విధానాన్ని గురించి అనేక విషయాలు తెలుస్తున్నవి. యీ దుర్గం ఇక్ష్వాకు రాజుల రాజధానిగా ఉండినది. అప్పటి శిలా శాసనాలలో దానిపేరు విజయపురి అని పేర్కొనబడింది. ఈ కోట 1300 ఎకరాల విస్తీర్ణం కలిగి బురుజులతో శోభిస్తున్నది. రెండు ద్వారాలు, ఒకటి పశ్చిమ మున, ఒకటి తూర్పున ఉన్నాయి. పశ్చిమ ద్వారం సుప్రసిద్ధ అశ్వమేధ క్షేత్రానికి ఎదురుగా ఉన్నది. చతురస్రాకారంలో ఉన్న క్రీడా స్థలం (స్టేడియమ్) దుర్గానికి వాయవ్య మూలగా ఉన్నది. నాగార్జున కొండ పాదం వద్ద ఉన్న ఘట్టానికి ఆనుకొని ఉన్న పుష్ప భద్రస్వామి దేవాలయం గూడా ఈ త్రవ్వకాలలో బయట పడింది. ఈ క్రీడాస్థలం నిడివి 346 అడుగులు, వెడల్పు 322 అడుగులు నాలుగువైపులా ప్రేక్షకులు కూర్చుని ఆటల పోటీలను తిలకించటానికి గాను ఇటుకలతో మెట్లుకట్టబడిఉన్నది. ఈస్టేడియం పశ్చిమాన, (నదివైపు) ఒకమందిరం నిర్మించబడి ఉన్నది. రాజు, మంత్రులు, మొదలైన ప్రముఖులు కూర్చోడానికి ఇది నిర్మించబడిందని తలచవచ్చును. ఈ క్రీడా స్థలానికి ఉత్తర దిక్కున 4 అడుగుల వెడల్పుగల మురుగు కాల్వ ఉన్నది. క్రీడా రంగం నుంచి వాన నీరు బైటకి పోవడానికి ఈ మురుగు కాల్వ నిర్మించబడిందని ఊహించవచ్చు. ఈ క్రీడా స్థలం చుట్టూ ఇటుకలతో నిర్మించబడిన మెట్లమీద 5 వేల మంది కూర్చోడానికి తగినంత స్థలం ఉన్నది. ఉత్సవ సమయాలలో ఈ క్రీడా స్థలంలో ఏనుగుల పోరాటాలు యేర్పాటు చేయబడుతూ ఉండేవని ఊహించవచ్చు. ఈ క్రీడా స్థలంలో ఒక ఏనుగు అస్తిపంజరం కనిపించింది.

బౌద్ధమఠాలు, అనేక స్తంభాలతో శోభిస్తున్న, హాలులు, స్తూపాలు మొదలైన కట్టడాలు కనిపించాయి. ఈ ప్రాంతంలో త్రవ్వి పైకి తీసిన కట్టడాలు అష్టకోణాలు శలవిగా ఉన్నవి. పారిశుద్ధ్యానికి మంచి ఏర్పాట్లుకల విహారాలు గూడా బయట పడినవి. ఈ విహారాలలో మురుగునీటి పోకకు వసతులు, స్నానపుగదులు, పాయఖానాలు, బావులు ఉన్నాయి.

బౌద్ధ నిర్మాణాలతోబాటు ఈ ప్రాంతంలో శివాలయాలు, కార్తికేయాలయాలు కనిపించాయి. ఒక బౌద్ధ స్తూపంపైన ఒక శాసనం చెక్కబడి ఉన్నది. మూడవ ఇక్ష్వాకు రాజు బహుబల శాంతిమూలుని 8 వ సంవత్సరంలో ఈ శాసనం చెక్కబడింది. ఈ ప్రాంతం పేరు విజయపురి అని ఈ శాసనంలో ఉన్నది.

కరీంనగర్ జిల్లా గ్రామాల్లో భూదానోద్యమ ప్రచారం

కరీంనగర్, జనవరి 2

కరీంనగర్ జిల్లా భూదానోద్యమ కార్యకర్త శ్రీ బి. వెంకటరామారావు ప్రముఖ కార్యకర్తలతో కలసి గత నెల గ్రామాలలో సర్వోదయ ప్రచారం చేశారు. సిరిసిల్ల తాలూకా ప్రచారంలో స్థానిక కార్యకర్త శ్రీ లక్ష్మీకాంతరావు కూడా పాల్గొన్నారు. పెద్దపల్లి గ్రామ హైస్కూలులో ప్రచార సమావేశాలు జరిగినవి. బోనాల, రాంరెడ్డిపల్లె, ఆవునూరు, రుమాల, మద్దికుంట, మోహినికుంట, కొలనూర్, నారాయణ్ పూర్ మున్నగు గ్రామాలలో ప్రచారం జరిగినది.

* * *

స్వాధ్యాయ మండలి నిర్వహించిన సంస్కృత పరీక్షలకు జిల్లా ముఖ్య పట్టణ కేంద్రంలో 36 మంది అభ్యర్థులు హాజరైనారు. వీరిలో 29 మంది ఉత్తీర్ణులైనారు.

నల్లగొండలో దీర్ఘకాల పొదుపు పథకానికి ప్రారంభోత్సవం

నల్లగొండ, జనవరి 5

దీర్ఘ కాల పొదుపు పథకానికి జిల్లా కలెక్టర్ శ్రీ శ్రవణ్ కుమార్ గారు నేడు ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా శ్రీ శ్రవణ్ కుమార్ అధ్యక్షతన పోస్టాఫీసులో ఒక సమావేశం జరిగినది. నూతన పథకాన్ని ప్రవేశపెట్టినందుకు పోస్టల్ శాఖ కలెక్టర్ అభినందించారు.

సేవింగ్స్‌బ్యాంక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఆర్. ఎల్. సింగ్ పథకాన్ని గూర్చి వివరించారు. స్థానిక న్యాయవాది శ్రీ పి. వి. రంగారావు మొదటి చెక్ అకౌంట్‌ను ప్రారంభించారు నల్లగొండ పోస్టల్ శాఖ సిబ్బందికూడా దీన్ని ప్రోత్సహించటం ప్రశంసనీయం అన్నారు పోస్టుమాస్టర్ శ్రీ మహమ్మద్ కాశీ వందన సమర్పణ చేశారు.

ధరవరలు

కొత్తూరు సీతయ్య గుప్త దుకాణం

ఉస్మాన్‌గంజ్, హైదరాబాద్.
మంగళవారం 6-1-59

సన్న బియ్యం పా॥	65-0-0	73-0-0
దొడ్డు బియ్యం	43-8-0	50-4-0
బియ్యం అక్కుల్లు	51-0-0	51-8-0
19 నెం. బియ్యం	50-8-0	54-0-0
తెల్ల జొన్నలు	37-12-0	41-0-0
చట్టి ,,	31-0-0	33-0-0
పచ్చ ,,	30-0-0	32-0-0
పసుపు	50-0-0	63-0-0
కందులు	61-0-0	62-4-0
పెసలు	55-0-0	62-0-0
మినుములు	50-0-0	54-0-0
శనగలు	73-0-0	74-0-0
ఉలవలు	25-8-0	29-0-0
తెల్లము	37-12-0	43-0-0
మిర్చి	190-0-0	193-0-0
చింతపండు	60-0-0	80-0-0
ఉల్లిగడ్డ	17-0-0	24-0-0
గోధుమలు	80 0-0	87-0-0
మక్కగోసలు	75-0-0	—
కుసుమలు	47-0-0	52-8-0
నువ్వులు	95-0-0	100-0-0
ఇలాతిపలుపు చి॥	54-4-0	—
ఇలాతిపలుపు పె॥	74-0-0	75-0-0
ఆముదాలు	54-0-0	55-0-0
పత్తిగింజలు	35-0-0	37-8-0
నూనె 12 సే॥	14-9-0	—
కందిపప్పు పె॥	90-0-0	95-0-0
కందిపప్పు చి॥	88-0-0	90-0-0
మినపపప్పు	68-8-0	73-0-0
పెసరపప్పు	80-0-0	90-0-0
శనగపప్పు	75-0-0	88-0-0
సిరశనగపప్పు	75-0-0	88-0-0
లంకపప్పు	73-0-0	74-0-0
పనియాలు	60-0-0	75-0-0
యిలాతికాయ	50-0-0	55-0-0

వెండి, బంగారం

(దెబ్బడ భూమయ్య నారాయణ దుకాణం)

వెండి, బంగారం నగల వర్తకులు
సిద్దిఅంబర్ బజార్, హైదరాబాద్.

తేజాపు బంగారం	114-50
కిసాన్ మార్క్ బిల్లలు	115-00
వెండి తు॥ 100 కి	192-50
వెండి తు॥ 1 కి	1-94
నవరసు	72-50

హైదరాబాద్

ఎ

405 4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్ (స్టూడియో రికార్డింగ్) 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7-00 తెలుగున వార్తలు 7-15 ఎ. కృష్ణయ్య: నాదస్వరం (విజయవాడ నుండి రికార్డు) 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 హిందీ సంగీత పాఠము 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-00 కార్మికుల కార్యక్రమము 1-30 ఘజల్: తలత్ మహమూద్, బేగమ్ అఖ్తార్, కె. ఎల్. సైగల్ 1-50 తెలుగున వార్తలు 2-00 శాస్త్రీయ సంగీత్ 2-10 ఉర్దూలో వార్తలు 2-20 కాష్ట్రతరంగ్: నిలయ విద్యాంసుడు 2-30 వాతావరణ సూచన, ప్రసారాలసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 మరాటీలో కార్యక్రమము 7-00 తెలుగునవార్తలు 7-15 స్వీయకవిత: (ఉర్దూ) అఖ్తార్ రజ్వానీ 7-30 రసమయి: అళియ రామరాయలు (ప్రసంగము) (మద్రాస్ నుండి రికార్డు) 7-45 రాగం, తానం. పల్లవి 8-30 రేడియో వార్తావాహిని 8-40 విరామ సంగీతము (గ్రామఫోన్ రికార్డ్) 8-45 సుగమ్ సంగీత్ (స్టూడియో రికార్డింగ్) 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు 9-30 భారతదేశములో నూనె ఉత్పత్తి చరిత్ర (డాక్యుమెంటరీ చిత్రము) 10-00 కె. ఎమ్. డొమింగో: వయొలిన్ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

బి

42.02 మీ (7140 కిలోసై)

ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

30.86 మీ (9720కిలోసై)

మ॥ 12-30 బలిజేపల్లి రామకృష్ణ (స్టూడియో రికార్డింగ్) 1-00 హైదరాబాద్ ఎ వలె 2-10 శాస్త్రీయ సంగీతం (గ్రామఫోన్ రికార్డు) 2-20 హైదరాబాద్ ఎ వలె 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.14మీ (4988 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె 3-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె 9-15 లలిత సంగీతం: జయంతి వసంతమ్మ (విజయవాడనుండి రికార్డు) 9-30 హైదరాబాద్ ఎ వలె 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తి రంజని: రామదాస్ కీర్తనలు 7-00 తెలుగున వార్తలు 7-15 ఎ. కృష్ణయ్య: నాదస్వరం 7-45 సంగీత శిక్షణ 8-00 ఆంగ్లమున వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 వాద్య సంగీతం (గ్రామఫోన్ రికార్డ్) 1-00 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి రికార్డు) 1-30 జి.ఎస్.బాలసుబ్రహ్మణ్యం (గ్రామఫోన్ రికార్డు) 1-50 తెలుగునవార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తెలుగున వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 రసమయి 7-45 రాగం, తానం, పల్లవి, ద్వారం నరసింగరావు: వయొలిన్, యెల్లా సోమన్న: మృదంగం 8-30 రేడియో వార్తావాహిని 8-40 శాస్త్రీయ సంగీతము (గ్రామఫోన్ రికార్డు) చెంబై వైద్యనాథభాగవతర్, సెమ్మంగుడి శ్రీనివాస అయ్యర్ 9-00 ఆంగ్లమున వార్తలు 9-15 లలిత సంగీతం: జయంతి వసంతమ్మ 9-30 భారత దేశములో నూనె ఉత్పత్తి చరిత్ర (డాక్యుమెంటరీ చిత్రము) (హైదరాబాద్ నుండి రికార్డు) 10-00 ఎ. కృష్ణయ్య నాదస్వరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

అమెరికాతో మరింత సన్నిహిత సంబంధాలు

రష్యా వైఖరిపై శ్రీ మికోయాన్ అభిభాషణ

వాషింగ్టన్, జనవరి 6

రష్యా అమెరికాతో మరింత సన్నిహిత సంబంధాలను వాంఛిస్తున్నదని సోవియట్ ఉప ప్రధాని శ్రీ మికోయాన్ నిన్నరాత్రి ఇక్కడ ఏర్పాటు చేయబడిన విందు సందర్భంలో అన్నారు.

విందులో పార్లమెంటు సభ్యులు, వాణిజ్య ప్రముఖులు పాల్గొన్నారు. సినిమా ప్రొడ్యూసర్ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎరిక్ జాన్‌స్టన్ ఈ విందును ఏర్పాటు చేశారు. శ్రీ మికోయాన్ ఇక్కడకు వచ్చిన తర్వాత బహిరంగ సమావేశాలలో ప్రసంగించటం ఇదే మొదలు.

చర్చనీయాంశాల కోసం తర్జన భర్జనలు జరుపుతూ సంవత్సరాలకొద్దీ కాలం వృథా చేయటం కంటె, ఎడతెగకుండానే ఉభయ దేశాలు సమావేశాలు జరపటం సముచితమని ఆయన అన్నారు. సూర్యమండలం చూట్టూ ప్రదక్షిణాలు చేస్తున్న రష్యా రాకెట్ గ్రహం వైజ్ఞానిక మహా విజయానికి చిహ్నం. ఇది ఎవరికీ ప్రమాదకరం కాదు. బెదిరింపులు, భయాలులేకుండా పరస్పర సంభాషణలు జరపటం మనం నేర్చుకోవాలనుకొంటాను. మనం మరింత సన్నిహితం కాలేక పోయినప్పటికీ, కనీసం సుహృద్భావాన్ని పెంపొందించుకోవడం అవసరం. ఉభయదేశాల ప్రజల సాన్నిహిత్యం ఏదో అల్ప విషయంగా కనిపిస్తే కనిపించ వచ్చు. కాని ఇదే మన ప్రచ్ఛన్న యుద్ధ సంబంధాలకు దోహదం చేసినది.

తలసరి ఆదాయాన్ని హెచ్చించు

(మిగతా 4 వ పేజీలో)

ది సిర్సిల్క్ లిమిటెడ్

సిర్పూర్-కాగజ్‌నగర్ (సెంట్రల్ రైల్వే)

మేనేజింగ్ ఏజంట్లు:-

బిర్లా బ్రదర్స్ ప్రయివేట్ లిమిటెడ్

మామూలు సహజ సిద్ధమైన సిల్కుకు ఏవిధంగానూ తీసిపోని రీతిని అసిటేట్ రేయన్ నూలును, ఇతర రకాల నూలును విలక్షణంగా తయారు చేసే ఆధునిక యంత్రం గల పరిశ్రమలలో అగ్రగణ్యమైనది

సుందరమైనవి మన్నికైనవి

తేలికైనవి * ప్రకాశవంతమైనవి

తూర్పు దేశాలలో ఎక్కడా కూడా అసిటేట్ పద్ధతిని సిల్కును తయారుచేసే ఫ్యాక్టరీ లేదన్నది గమనార్హం

నేడేచూడండి! శరత్ ఫిల్మ్స్ వారి నేడేచూడండి!!

పులి చేసిన పెళ్లి

చిత్ర రాహత్ లక్ష్మి అశోక్

సికిందరాబాద్ హైదరాబాద్ వరంగల్ నిజామాబాద్

(Cima) — పూర్ణా రిలీజ్ —

చక్కటి అవకాశం! మంచి బహుమతులు!

పెకింగ్ రివ్యూ

చైనానుంచి ఇంగ్లీషు వారపత్రికగా వెలువడుతున్న పత్రిక "పెకింగ్‌రివ్యూ" చైనాలోని అన్ని రంగాలలో జరుగుతున్న కృషిని గురించి వెంటనే సమాచారం అందజేసే ఏకైక పత్రిక.

విడిప్రతి 0-25 అర్ధ సం॥ర చందా 6-00 సం॥ర చందా 12-00

జనవరి 31 లోపు చందాదార్లుగా చేరినవారికి యీ క్రింది బహుమతులు యివ్వబడతాయి

ప్రతి అర్ధ సం॥రం చందాదారునికి చక్కటి క్యాలెండరు, ప్రతి సం॥ర చందాదారునికి అందమైన క్యాలెండరు "An out line hist ry of China" అనే 450 పేజీల ఉత్తమ చారిత్రక గ్రంథం బహుమతిగా యివ్వబడతాయి.

మీ చందాలు వెంటనే పంపండి! మీకు పత్రిక పెకింగ్ నుంచి విమాన టపాలో వస్తుంది!

విశాలాంధ్ర ప్రచురణాలయం, బకింగ్‌హాంపేట, విజయవాడ-2.
పీపుల్స్ బుక్‌హౌస్, నెహ్రూ రోడ్, హైదరాబాద్.

(Publicity Arts)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పబ్లిక్ వర్క్స్ శాఖ చిట్ టెండరు నోటీసు

రిజిష్టరైన పి.డబ్ల్యు.డి. కంట్రాక్టర్ల వద్ద నుండియు, ప్రసిద్ధి వహించిన సంస్థల వద్ద నుండియు డిగువ పేర్కొన్న పనులకై సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	కంట్రాక్టు మొత్తం సుమారు	అగ్రిమెంట్ పద్ధతి	చలానా రూపంలో మాత్రమే టెండరుతో పాటు పంపవలసిన బయానా ధనం
1. సికింద్రాబాదు మారేడిపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ భవనము, వర్క్‌షాపునిర్మాణం-బేస్ మెంటు లెవల్ వరకు మాత్రమే, ప్రధాన భవనము మరియు 3 బేస్ వర్క్‌షాప్	రూ. 1,06,000	పూర్తి కంట్రాక్టు	రూ॥ 2,650

1. టెండర్లు 4-2-59 తేదీ సా. 3-30 గం, వరకు స్వీకరించబడును.
2. 4-2-59 తేదీ సా. 4 గంటలకు దిగువ సంతకం చేసిన అధికారిచే టెండర్లు తెరువ బడును.
3. రేట్ల చెడ్యూలు, స్పెసిఫికేషన్లు వగైరాలతో సహా టెండరు పత్రములు 21-1-59 నుండి 28-1-59 వరకు - యీ రెండు రోజులు కూడా - ఆఫీసుపని చేయు రోజులలో, పనిచేయు వేళలలో రు 10—25 న. పైల వెలకు విక్రయించబడును. ఈ సొమ్ము ఏ పరిస్థితుల్లోనూ ఇవ్వబడదు.
4. అగ్రిమెంటు బాండు సంతకం చేసిన తేదియే మార్కవుట్ తేదీగా పరిగణించి, అప్పటి నుండి 6 నెలల లోగా పని యావత్తు పూర్తి చేయవలెను.
5. ఆదాయం పన్ను, క్లియరెన్సు సర్టిఫికెట్టు చూపగల కంట్రాక్టర్లు మాత్రమే యీ పనులకు టెండర్లు పంప నర్హులు.
6. ఈ పని యం. డి. యస్. యస్. అనుసరించి జరగువలెను.

(సం.) కె. రామస్వామి
సూ. ఇం పి. డబ్ల్యు. డి. హెడ్ క్వార్టర్స్, సర్కిల్, హైద్రాబాద్.

నేడే చూడండి! నేడే చూడండి!!

నియోలైట్ ఫిల్మ్స్ వారి

సన్ ఆఫ్ సింద్‌బాద్

ప్రేమ్‌నాథ్, జమీల్, నిశి, తివారి, సుందర్, కుక్కూ, భగవాన్, పూర్ణిమ

కృష్ణ హైదరాబాద్ పిక్చర్‌హౌస్ మల్లేపల్లి

ప్రతిరోజు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

(Trupix) శ్రీసినీ కార్పొరేషన్ రిలీజ్

నాల్గవ దిగ్విజయ సంయుక్త వారం!

భాస్కర్ ప్రొడక్షన్స్ వారి

పార్వతీ కల్యాణం

సాగర్ రాజేశ్వర్ మార్కండేయ

హైదరాబాద్ సికిందరాబాద్ వరంగల్

(Trupix) — చమ్రియా రిలీజ్ —

3 వ దిగ్విజయ వారం

ప్లాజా PLAZA సికిందరాబాద్ ఫోన్: 65555

సెసిల్ బి. డీమిల్లి సమర్పించు

ది టెన్ కమాండ్‌మెంట్స్

ఆటల సమయాలు: 5-00, 9-15

ప్రవేశ రుసుములు: డ్రెస్ సర్కిల్ రూ. 3-50, స్టాల్స్ రూ. 3-00,

మొదటి తరగతి రూ. 1-50, రెండవ తరగతి రూ. 0-90

(CIMA)

నేడే చూడండి! నేడే చూడండి!!

గోల్డన్ మూవీస్ సమర్పించు

టాక్సి 555

ప్రదీప్‌కుమార్, షకీలా, మధుబాల, అజితాఫాదక్, సుందర్, మారుతి, లలిత (సుశీల ఇంటర్ ఫేమ్)

దర్శకత్వం పాటలు సంగీతం

లేఖ్‌రాజ్ భాక్రీ ప్రేమ్‌ధవన్ సర్దార్ మాలిక్

అశోక్ - హైదరాబాద్

ఆటల సమయాలు: 6-30, 9-30

(Trupix) - విజయ రిలీజ్ -

నేడే చూడండి! నేడే చూడండి!!

పారిజాత్ పిక్చర్స్ వారి

ఫిర్ సుభా హోగీ

తారాగణం: రాజ్‌కపూర్, మాలాసిన్హా, రెహమాన్, ముబారక్, లీలాచిట్నీస్, జగదీష్ సేఠి, కమల్‌కపూర్, నానా పాల్సీకర్

నిర్మాత,దర్శకుడు: రమేశ్ సైగల్ సంగీతం: ఖయ్యాం పాటలు: సాహిర్

రాయల్ హైదరాబాద్ లిబర్టీ హైదరాబాద్

ఉన్నత తరగతులకు ఎడ్వాన్సు బుకింగ్ రెండు థియేటర్లలోను ఉదయం 10 నుంచి 1 గంట వరకు, ఆ తర్వాత మామూలు ఆటలసమయాలలోను గలదు.

(TRUPIX) — శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్ —

మాల్టావలసకు బ్రిటన్ ఆర్థిక సహాయం

లండన్, జనవరి 5

బ్రిటిష్ వలస ద్వీపం మాల్టా ఆర్థికాభివృద్ధికిగాను వచ్చే ఐదు సంవత్సరాలకు బ్రిటన్ 29 మిలియన్ల స్టెర్లింగ్ పౌండ్లను మంజూరు చేసినదని వలస వ్యవహారాలశాఖ కార్యాలయం నేడిక్కడ ప్రకటించినది.

ద్వీపం భవితవ్యానికి సంబంధించి, రాజ్యాంగ సవరణద్వారా కొన్ని తాత్కాలిక ఏర్పాట్లు చేయదలచినట్టు కూడా ప్రకటనలో పేర్కొనబడినది.

వలస వ్యవహారాల మంత్రి శ్రీ అలాన్ లెన్నాక్స్ బాయిడ్‌కి, మాల్టా రాజకీయ పక్షాలప్రతినిధులకి మధ్య ఇటీవల చర్చలు జరిగాయి, అయితే ఇవి విఫలమైన మీదట బ్రిటన్ మాల్టా భవితవ్యాన్ని గూర్చి పై ప్రకటన చేసింది.

శ్రీ సోమనాథ్‌దేవ్ మృతి

రాజ్యసభ సభ్యుడు

బొంబాయి, జనవరి 5

రాజ్యసభసభ్యుడు, అహమ్మదాబాద్ కార్మిక నాయకుడు శ్రీ సోమనాథ్ దేవ్ నేటి మధ్యాహ్నం ఇక్కడ హాస్పటల్‌లో మరణించారు. శ్రీ దేవ్ వయస్సు 54 కన్ను ఆపరేషన్ నిమిత్తం ఈ రోజున ఆయన హాస్పటల్‌లో జేర్చ బడ్డారు.

గమనిక

"ఆంధ్రజనత" ఆదివారం సంచికకు వ్యాసాలు, గేయాలు, కథలు పంపేవారు ఈ క్రింది విషయాలను గమనింప ప్రార్థన.

1. పేజీకి ఒక ప్రక్కన విడి విడిగా వ్రాసి పంపాలి.
2. పూర్తి పేరు, చిరునామా ఇవ్వాలి. సంతకం పెట్టాలి.
3. ప్రచురించని వ్రాత ప్రతులను తిరిగి పొందగోరే వారు పోస్టు బిళ్ళలను జతచేసి పంపాలి.

సంపాదకుడు,
ఆంధ్రజనత.

1958లో కాంగ్రెస్ కార్యకలాపాలు

నాగపూర్ మహాసభకు ప్రధాన కార్యదర్శి సమర్పించిన నివేదిక వివరాలు

అభయంకర్‌నగర్, జనవరి 6

పార్టీస్వరూపానికి పునాది అయిన మండల వ్యవస్థాని ర్మాణం కాంగ్రెస్ వాదుల అభిమానానికి పాత్రమైనదని' పార్టీని సమర్థవంతంగా తయారుచేయటానికి, గ్రామ స్థాయిలో జాతీయ నిర్మాణానికి ప్రజాసహకారాన్ని పొందటానికి దానికిఉన్న శక్తిని వారుగ్రహించటం జరిగిందని, 1958 లోని కాంగ్రెస్ వ్యవస్థకు సంబంధించిన నివేదిక తెలుపుతున్నది.

దేశం మొత్తంమీద 15వేల మండల, కాంగ్రెస్ కమిటీలున్నాయి.

కాంగ్రెస్ వ్యవస్థను పటిష్టంచేయటం దానిలో క్రమశిక్షణను, సామర్థ్యాన్ని, ప్రజాభిమానాన్ని పెంపొందించటం వంటి సమస్యలు ఎన్నిఉన్నా, ప్రజలతో సన్నిహిత సంబంధాన్ని తిరిగినెలకొల్పుకొనటానికి మండలకమిటీలస్థాపన అత్యవసరమైన పరిష్కార సాధనగా పైనివేదిక పేర్కొన్నది.

పైనివేదికను 64 వ కాంగ్రెస్ మహాసభ సబ్జెక్ట్సు కమిటీకి సమర్పించటానికి కార్యదర్శులు తయారుచేశారు. ఆ నివేదిక 1958 లో కాంగ్రెస్ పరిష్కరించిన ప్రధాన సమస్యలను, వ్యవస్థకు సంబంధించిన ఇతరసమస్యలను సమీక్షించటం జరిగింది.

1959 ఆఖరులోగా భూసంస్కరణలకు సంబంధించిన శాసనాలు తయారు చేయబడటంపై కాంగ్రెస్ కార్యవర్గం ఆమోదాన్ని పొందిన ఎ.ఐ.సి.సి. ఉప సంఘం సిఫార్సులు చాలా ప్రధానమైనవని, బాటిపరిణామాలు ప్రశంసనీయమైనవిగా ఉంటాయని పై నివేదిక వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న భూవసతుల మీద గరిష్ట ప్రమాణాన్ని నిర్ణయించటం విషయంలో ఇప్పుడున్న అయోమయత్వాన్ని అది తొలగించిందని కూడా నివేదిక పేర్కొన్నది. భారత దేశంలోని వ్యవసాయం సహకార వ్యవసాయ స్వరూపాన్ని ధరించాలని, దానికి ముందు సహకారసేవా సంఘాలు ఏర్పడాలని దేసిన నిర్ణయం కూడా ప్రశస్తమైనదేనని పై నివేదికలో ఉన్నది.

ప్లానింగ్: కాంగ్రెస్ వాదులు

అనంతరం పై నివేదికలో ప్లానింగ్‌ను గురించి ప్రస్తావించటం జరిగింది. దేశంలోని ప్లానింగ్, అభివృద్ధి కార్యక్రమాలన్నిటినీ కాంగ్రెస్ సూక్ష్మంగా పరిశీలిస్తూనే ఉన్నదని నివేదిక పేర్కొన్నది. నిర్మాణ కార్యక్రమాలన్నింటిలోను కాంగ్రెస్ వాదులు తగినంత శ్రద్ధవహించటం అవసరమని ఇది సూచిస్తున్నదని కూడా అందులో తెలుపబడినది.

కేరళ వ్యవహారాలు

కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం విషయమై క్రిందటి ఎ.ఐ.సి.సి. సమావేశ తీర్మానాన్ని నివేదికపునరుద్ఘాటించింది. కేరళ రాష్ట్రంలో భద్రత అన్నది లేదని రాష్ట్ర ప్రభుత్వం తరుచుగా పక్షపాత బుద్ధితో వ్యవహరించటం జరుగుతున్నదని, పాలన చట్టబద్ధంగా లేదని తెలుపుతూ ఎ.ఐ.సి.సి. సమావేశం వెలువరచిన ఆందోళననివేదికలో ఉదహరించబడినది. కాంగ్రెస్ అధ్యక్షుడు ఇటీవల కేరళను సందర్శించటం, ఆయన తన నివేదికను కార్యవర్గానికి అందచేయటం, కేరళ ముఖ్య మంత్రితో ఆ సందర్భంలో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలు కూడా నివేదికలో ప్రస్తావించబడినాయి.

పి.సి.సి. కార్యవర్గాలు

కాంగ్రెస్ వ్యవస్థకు, ప్రభుత్వ పరిపాలనకు మధ్య సమన్వయ భావాన్ని కుదర్చటం విషయమై ముచ్చటిస్తూ, కొన్ని రాష్ట్రాలలో పి.సి.సి. కార్యవర్గాల ఉప సంఘాలు ప్రశంసాపాత్రంగా పనిచేస్తున్నట్టు నివేదిక వెల్లడించింది. కాని, సాధింపవలసినది ఇంకా ఎంతో ఉన్నదని కూడా హెచ్చరిక చేసింది.

క్రమశిక్షణ

1958వ సంవత్సరంలో మైసూర్, ఒరిస్సా, పంజాబ్, రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్‌లలోని కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీలు క్రమబద్ధంగా పని చేసేట్టు చూసే బాధ్యతను కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు వహించ వలసివచ్చిన దని నివేదిక పేర్కొన్నది. ఉత్తర ప్రదేశ్‌లో ముఖ్య మంత్రి శ్రీ సంపూర్ణానంద్‌కు ఆచార్య జుగల్ కిషోర్ నాయకత్వాన రాజీనామా నిచ్చిన మంత్రులకు మధ్య కాంగ్రెస్ వ్యవస్థ వ్యవహారాల పట్ల వచ్చిన అభిప్రాయ భేదాలను ప్రస్తావించి, చివరకు ముఖ్యమంత్రి అభిప్రాయాన్నే పై నివేదిక బలపరచింది.

నాగపూర్ కాంగ్రెస్‌లో పై విషయంపై చర్చ జరుపటానికి యు. పి, కాంగ్రెస్ వారులు 5 అనధికార తీర్మానాలను ప్రతిపాదించారు.

ఆంతరంగిక విభేదాలు

కొన్ని రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ ఓడిపోవటానికి కాంగ్రెస్ కమిటీల మందకోడి తనం సంస్థలో ఉద్భవించిన ఆంతరంగిక విభేదాలు కారణమని నివేదిక పేర్కొన్నది.

ఉప ఎన్నికలు: జయాపజయాలు

రెండేళ్ళకు ఒక సారి జరిగే రాజ్యసభ ఎన్నికలలో 63 స్థానాలకు జరిగిన ఎన్నికలలో 51 స్థానాలు మాత్రమే కాంగ్రెస్‌కు లభించినాయని, లోక్ సభకు జరిగిన 4 ఉప ఎన్నికలలోను రెండింటిలో మాత్రమే కాంగ్రెస్ తన స్థానాలను నిలబెట్టుకున్నదని నివేదిక తెలియ పరచింది.

క్రిందటి సాధారణ ఎన్నికల అనంతరం రాష్ట్ర శాసన సభలకు 60 ఉప ఎన్నికలు జరిగాయి. ఆ 60 స్థానాలలోను జనరల్ ఎన్నికలలో లభించిన 31 స్థానాలకు ఉప ఎన్నికలలో 30 స్థానాలను మాత్రమే కాంగ్రెస్ గెలుచుకున్నది.

లోక్ సభకు జరిగిన ఉప ఎన్నికల ఫలితాలను చూస్తే, జనరల్ ఎన్నికలలో 40.6 శాతం కాంగ్రెస్‌కు వచ్చినట్టు, ఉప ఎన్నికలలో అది 49.2 శాతానికి పెరిగినట్టు తెలియస్తున్నది.

రాష్ట్ర శాసన సభలకు జనరల్ ఎన్నికలలో 45 శాతం ఓట్లు లభించినాయని, ఉప ఎన్నికలలో 43.4 శాతం ఓట్లు లభించినాయని తెలుస్తున్నది

సి. నారాయణరెడ్డికి సన్మాన సన్నాహాలు

కరీంనగరంలో ఆహ్వాన సంఘం ఏర్పాటు

కరీంనగరం, జనవరి 6

కరీంనగరం జిల్లా పౌరుడు, తెలంగాణా కవి శ్రీ సి. నారాయణరెడ్డి గారిని కరీంనగరం సన్మానించటానికి ఈ నెల 13, 14 తేదీలలో సభలు జరుపుతున్నారు.

ఈ మహాసభలలో ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి గారలు కూడా పాల్గొంటారు.

ఈ సభలను నిర్వహించటానికి ఒక ఆహ్వాన సంఘం ఏర్పడినది. ఆహ్వాన సంఘం అధ్యక్షుడుగా శ్రీ మేడిచర్ల అంజనేయమూర్తి, ఉపాధ్యక్షుడుగా శ్రీయుతులు జె. చుక్కారావు (ఎం, ఎల్. ఏ), ఎ. రాజిరెడ్డి, సి. హెచ్. వెంకటరామారావు, ఎస్. ఎన్. రెడ్డి. వి. కొండలరావు (ఎస్. ఆర్. ఆర్. కాలేజి ప్రిన్సిపాల్), బి.ఆర్. వర్సయ్య; కార్యదర్శులుగా శ్రీయుతులుముద్దసాని లింగారెడ్డి (పబ్లిసిటి అసిస్టెంట్) వాట్రపల్లి నాగభూషణం ఎన్నికైనారు.

విద్య, సాంఘిక సంక్షేమశాఖా మాత్రులు శ్రీ యస్. వి. పి. పట్టాభిరామారావుగారు జనవరి 13 వ తేదీ మద్రాసునుండి వెళ్తారు. నుండి కాకినాడ ఏలూరుడవెళ్లి, 23 న తిరిగివస్తారు.

Printed and Published by Srimati Sita Yudhvir at 'Vir Milap Press' Mukarramjahi Road, Hyderabad, Editor: K. S. Subrahmanyam.



మీర్జా ఇస్మాయిల్ భౌతిక దేహానికి అంత్య క్రియలు

బెంగుళూరు, జనవరి 6

సర్ మీర్జా ఇస్మాయిల్ భౌతిక దేహానికి ఈ రోజు రాత్రి 8 గంటలకు హుస్సూర్ రోడ్డులోని వర్షియన్ శ్మశానంలో అంత్యక్రియలు జరపబడినవి.

తెలుగు, కన్నడ భాషలకు ఒకే లిపి

సంస్కరణ కమిటీకి ప్రభుత్వ సూచన

హైదరాబాద్, జనవరి 5

తెలుగు లిపి సంస్కరణ కమిటీ విచారణ వ్యాప్తిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విస్తరించింది. తెలుగు, కన్నడ భాషలకు ఒకే లిపిని రూపొందించడానికి తీసుకొనదగిన చర్యలు విషయమై విచారణ చేయాలని ప్రభుత్వం తెలుగు లిపి సంస్కరణ కమిటీని కోరిందని కమిటీ కార్యదర్శి శ్రీ లక్ష్మణ శాస్త్రిగారు నేడు ఇక్కడ పత్రికా ప్రతినిధులకు తెలిపారు.

తెలుగు, కన్నడ భాషలకు ఒకే లిపిని రూపొందిచడంలాభదాయకంగాఉంటుందని డిసెంబరు ఆఖరువారంలో జరిగిన కమిటీ ప్రారంభ సమావేశంలో శ్రీ అనంత కృష్ణశర్మ, విద్వాన్ శ్రీ కె. సుబ్బరామప్పగారలు సూచించారు. ఈ సూచన పరిశీలించ దగినదేనని కమిటీ అధ్యక్షుడు శ్రీ సోమశేఖర శర్మగారు గూడా అన్నారు. 250 సంత్సరాల క్రిందట వరకు ఉభయ భాషలకు ఒకే లిపి ఉన్నదని శర్మగారు అన్నారు.

ఇంకా కొంతమంది కమిటీ సభ్యులు గూడా ఈ సూచనకు సుముఖంగా మాట్లాడారు.

నిజామాబాద్ లలిత కళా మండలి

నిజామాబాద్, జనవరి 6

నిజామాబాద్ లో లలిత కళామండలి అనే పేరుతో ఒక సంస్థ ప్రారంభించబడినది. దానికి ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడినారు

అధ్యక్షుడు: శ్రీ ఐ. ఎస్. శర్మ, ఉపాధ్యక్షుడు, కోశాధిపతి: శ్రీ వి. సూర్యనారాయణ, కార్యదర్శి: శ్రీ జి. బాలయ్య, సభ్యులు: శ్రీ ఎస్. ఎల్ శాస్త్రి, పి. సత్యనారాయణ. టి. శేషగిరిరావు, ఎం. రామకోటేశ్వరరావు. సి. హెచ్. నారాయణ రాజు, ఎం. నాగభూషణరావు, ఎం. నారాయణమూర్తి

త్రివేంద్రంలో మునిసిపల్ కార్పొరేటర్ అరెస్టు

త్రివేంద్రం, జనవరి 6

త్రివేంద్రం మునిసిపల్ కార్పొరేషన్ భవనం ముందు నిరశన వ్రతం సాగిస్తున్న కార్పొరేటర్ శ్రీ ఎ.మాధవస్వామిని పోలీసులు నిన్న రాత్రి అరెస్టు చేశారు.

ఆయన చాలా బలహీనంగా ఉన్నందున ఆయనను జనరల్ ఆస్పత్రిలో చేర్పించారు. శ్రీ మాధవస్వామి (పి. ఎస్. పి.) కార్పొరేషన్ ఉద్యోగుల వేతనాలు పెంచించాలని కోరుతూ డిసెంబర్ 29 వ తేదీనాడు నిరశన వ్రతం ప్రారంభించారు.

మికోయాన్ అభిభాషణ

(మూడవపేజీ తరువాయి)

కొనటానికి రష్యన్ ప్రజలు కృషిచేస్తున్నారు. రష్యా సైనికంగా గాని, ఆర్థికంగాగాని ప్రపంచానికి ముప్పు తెచ్చిపెట్టడం లేదు. మీరు తిన్నంత మాంసం రష్యన్లు కూడా తింటే తప్పా? మీరు త్రాగినన్ని పాలు రష్యన్లు త్రాగితే తప్పా? మనం పోటీ చేద్దాం...పోటీలో మేమే నెగ్గితే మీరు ఈర్ష్య పడరని ఆశిస్తాను అని శ్రీ మికోయాన్ అన్నారు.

ఆ తర్వాత ఇతర అతిథులతో కలసి శ్రీ మికోయాన్ రెండున్నర గంటల సేపు మరొక గదిలో గడిపారు. వివిధ సమస్యలపై అతిథులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానాలిచ్చారట.

ఐక్యత ఒక్కటే మార్గం

(1వ పేజీ తరువాయి)

నగర ఉన్న మైదానంలో గూర్చుని విన్నారు. ప్రధాని ఉపన్యాసాన్ని వీరులందరూ వినడానికి గాను చాలా మంచి లితో వర్క్స్ మొదట ఉన్న భవనాల డాబాల మీదికి, చెట్ల మీదికి గూడా ఎగబాకారు.

జన సమూహము మాటి మాటికి సంతోష నినాదాలు, జయ జయ నినాదాలు చేస్తూ ఉండగా శ్రీ నెహ్రూజీ ప్రసంగిస్తూ గోపురంపై ఒక శిలా విగ్రహాన్ని స్థాపించడం అపూర్వమైన విషయమని అన్నారు. "ఐనప్పటికీ ఇంతవరకు గోపురంపై ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠించడం సమంజసమనే చెప్పాలి. కళ్ళపైకెత్తి ఈ భారత మహానాయకుని సేవా(లోని దివ్యత్వాన్ని చూడకపోవడం వల్లా మనకు ఆయనసందేశం స్మరణకువస్తుంది. "పంథాలో వెడుతున్నావయ్యా? అనైక్యకమనే తప్పు త్రోవలో ఎంతకాలం సంచారిస్తావయ్యా? గతంలో మన దేశం నేర్చుకున్న గుణపాఠం విస్మరించినావా? అని ఈ మహామహుడు మనలను ప్రశ్నిస్తారు. భారతదేశం మానవ శరీరం వంటిది. ఒకానొక అవయవము వ్యాధి గ్రస్తమైనప్పుడు దేహమంతా ఎలా దుర్బలమౌతుందో అలాగే దేశంలోని ఏదో ఒక భాగం అనైక్య పంథాలో సంచరించినప్పుడు దేశమంతా దుర్బలమవుతుంది. మనకు బలం చేకూర్చగలది ఐక్యమే. మన దేశాని ఘనత, ఉజ్జ్వలమైన భవిష్యత్తు చేకూర్చగలది ఐక్యమే" అని ప్రధాని ఉద్ఘాటించారు

బొంబాయి గవర్నరు శ్రీ ప్రకాశ్, ముఖ్యమంత్రి శ్రీ చవాన్, రక్షణశాఖ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

యస్.ఎస్.ఎల్.సి. పరీక్ష

1958 అక్టోబరులో జరిగిన యస్. యస్. ఎల్. సి పరీక్షకు హాజరై 1959 మార్చిలో కూడా హాజరు కాదలచిన వారు పరీక్ష ఫీజు ప్రభుత్వ ట్రెజరీలో గాని, హైదరాబాదు స్టేట్ బ్యాంక్‌లో గాని 2-1-1959 నుండి 20-1-59 వరకు (రెండు రోజులు కలుపుకొని) చెల్లించి దరఖాస్తులను జనవరి 22వ తేదీలోగా ఆంధ్రప్రదేశ్ సెకండరీ బోర్డు కార్యదర్శికి చేరునట్లు పంపవలెను.

వ్యవసాయ ఉపసంఘం

(1వ పేజీ తరువాయి)

రాదు. వర్కింగ్‌కమిటీ పంటలో భాగం పంచుకునేవారి విషయాన్ని కూడా పరిశీలించినది. దున్నేవాడు, తన కూలికింద పంటలోకొంతభాగాన్ని పొందుకున్నట్టయితే ఆయనను కౌలుదారుగా పరిగణించాలి. 6 జేదఖల్‌లను పూర్తిగా నిషేధించాలి. ఇంతకుముందే జేదఖల్ చేయబడిన కౌలుదార్లకు తిరిగి భూములిప్పించటానికి తగు ఏర్పాట్లు చేయాలి.

కావలెను

ముస్తాబాదు, మహాబూబాబాదు, జహీరాబాదులలో తమ స్వంత బాధ్యతపై "ఆంధ్రజనత"దిన పత్రికను విక్రయించుటకు, డిపాజిట్ చెల్లించగల నమ్మకమైన ఏజంట్లు కావలెను. వివరములకు ఈ దిగువ వారితో సంప్రదించండి.

మేనేజరు,
ఆంధ్ర జనత, గాంధీభవన్
హైద్రాబాద్

ఆమె చట్టాన్ని ఎదిరించింది!

ఆమె రాకతో అరాచకం ప్రబలింది...

ఆమెప్రవర్తన చివరకు ఆఫీసుకూడా మూయించి వేసింది!

ఆమె వ్యక్తిత్వం మీ అందరి

ఆఫీసులలోను!

గృహాలలోను!!

హృదయాలలోను!!!

పెద్ద తుఫాను తీసుకు వస్తుంది...

యువకులకు ఒక గుణపాఠం

అవును...మీరు ఆమెను అసహ్యించుకుంటారు. కాని ఆమె జీవితం పవిత్రమైనది; ప్రేమ పాత్రమైనది; ఆమె చలాకీతనం, చాకచక్యమే దీనికంతా కారణం...

జయంతివారి

పెళ్లినాటి ప్రమాణాలు

చూచి మీరే నిర్ణయించండి!

దిగ్విజయంగా 8వ సంయుక్తవారం నడుస్తోంది!!!

నటీనటులు: నాగేశ్వరరావు, జమున, ఎస్. వి. రంగారావు, రాజసులోచన, రమణారెడ్డి

నిర్మాత, దర్శకుడు : కె. వి. రెడ్డి B. Sc (Hons)

దీపక్‌మహల్ హైదరాబాద్ | ప్యారడైజ్ సికిందరాబాద్ | రాజరాజేశ్వరి వరంగల్

ఆటల సమయాలు : 6-00, 9-30

(Cima) —నవయుగ రిలీజ్—

నేడు సాయంత్రం 6 గంటలకు విడుదల!



అన్నపూర్ణా వారి...

మాంగల్యబలం

నిర్మాత: D. మధుసూదనరావు. B.A.

దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు.

నవయుగ రిలీజ్.

రచన..... ఆత్రేయ. పాటలు..... కొసరాజు . శ్రీశ్రీ : ఆత్రేయ.
మ్యూజిక్..... వేణు. కెమెరా.....సెల్వరాజ్. ఆర్ట్..... కృష్ణారావు. సుబ్బారావు.

నటీనటులు: సావిత్రి, నాగేశ్వరరావు, బేబి శశికళ, సూర్యకాంతం, కన్నాంబ, జి. వరలక్ష్మి, రేలంగి, రంగారావు, రమణమూర్తి, కుటుంబరావు, డాక్టర్ శివరామకృష్ణయ్య, వంగర

ప్యాలెస్ హైదరాబాద్ | అజంతా సికిందరాబాద్ | రామా వరంగల్

గురు, శుక్ర, శని, ఆది వారాలలో 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

(TRUPIX)